# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 25 జనవరి 2024 16 పేజీలు


## ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదు



- 64 మంది ఎమ్మెల్యేలు ఒక్క తాటిపై ఉన్నారు
- కరీంనగర్ లాంటి నగరాలలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం
- దావోస్ పెట్టుబడ్డులపై బీఆర్ఎస్ నాయకుల మాటలు అర్ధరహితం
- ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

2లో...

2 లో..





# మెరుగైన ఉన్నత విద్యకు కేరాఫ్ శాతవాహన యూనివర్సిటీ

- గ్రామీణ విద్యార్థులకు అందుబాటులో ఉన్నత చదువులు
- విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కోసం ప్రత్యేక కార్యాచరణ
- 16 సంవత్సరాల్లో అభివృద్ధి పథంలో శాతవాహన
- విసి ప్రొఫెసర్ మల్లేష్ హయాంలో సాధించిన ప్రగతిపై స్పెషల్ రిపోర్ట్

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త : ఒకనాటి శాతవాహనులు ఏలిన ప్రాంతం ఇది... ఎన్నో ఉద్యమాలు పురుడోసుకున్న జిల్లా ... కల్లోల ప్రాంతంగా ఒకనాడు నిత్యం భయం నీడలో బ్రతుకులు వెల్లదీసే వారు అక్కడి ప్రజలు ... మరి ఇలా అన్ని రంగాల్లో ముందున్న కరీంనగర్ జిల్లా .. అటువంటి కరీంనగర్ జిల్లాలో ఉన్నత విద్య అభ్యాసించాలంటే వేరే ప్రాంతానికి లేదా వేరే ప్రాంతంలో నెలకొల్పబడిన యూనివర్సిటీల చేత గుర్తించబడిన విద్యాలయాల్లో మాత్రమే ఉన్నత విద్య దొరికేది. దీంతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులకు దురమయ్యేవారు.



5లో...

## ప్రతి సంక్షేమ పథకం అర్హులైనవారు లబ్ధిపొందాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎంతోకాలంగా మూతపడి ఉన్న ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని త్వరలో పున:ప్రారంభించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రిగా నూతన ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా జగిత్యాల విచ్చేసిన సందర్భంలో బుధవారం రాత్రి జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధ్యక్షతన ఏర్పాటైన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రగతి,అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



- బానిస సంకెళ్ళ విముక్తి కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది
- ఉద్యమానికి ఊపిరి పోసింది కరీంనగర్ గడ్డ
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: కరీంనగర్ సింహగర్జనతో తెలంగాణ ఉద్యమానికి పునాది వేయడం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలం రేకుర్తిలో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి - బద్దెనపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



2లో...

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.

# మెరుగైన ఉన్నత విద్యకు కేరాఫ్ శాతవాహన యూనివర్సిటీ

మొదటి పేజీ తురువాయి..

మరి అటువంటి విధానానికి స్వస్తి పలకాలనే ఉద్దేశ్యంతో అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ జిల్లా కేంద్రంగా శాతవాహన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ఉన్న ఏకైక విశ్వవిద్యాలయం శాతవాహన విశ్వవిద్యాలయం .. ఈ ప్రాంతాన్ని పాలించిన శాతవాహన రాజవంశం పేరు ఆనాడు ఈ యూనివర్సిటీకి పెట్టడం జరిగింది. 2008,జూన్ 25న ఇచ్చిన జీవో నెంబర్ 89 ప్రకారం ఉన్నత విద్యవిభాగం 2008లో ఈ యూనివర్సిటీ స్థాపించబడింది. తొలిదశలో ఈ విశ్వవిద్యాలయ కార్యకలాపాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయాల్లోని పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ల నుండి కొనసాగాయి. 2008 జూన్ నెలలో అప్‌గ్రేడ్ చేయబడిన ఈ విశ్వవిద్యాలయం అనంతరం 2010లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని డిగ్రీ, పిజి కళాశాలలను అనుసంధానం చేయడం ప్రారంభించారు. ఈ విశ్వవిద్యాలయానికి మూడు కార్యనిర్వాహక ప్రాంగణాలు ఉండగా, అందులో ప్రధాన ప్రాంగణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంగా ఉన్న పరిపాలన భవనం పరిధిలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సాంఘిక, వాణిజ్య శాస్త్ర కళాశాల, విశ్వవిద్యాలయ విజ్ఞానశాస్త్ర కళాశాలలు ఉన్నాయి. రెండవ ప్రాంగణం కరీంనగర్ నగరంలోని ఎల్ఎండీ సమీపంలో ఉంది. అందులో విశ్వవిద్యాలయ ఔషధ శాస్త్ర కళాశాల ఉంది. మూడవది గోదావరిఖని నగరంలో ఉండగా అందులో విశ్వవిద్యాలయ పిజీ కళాశాల ఉంది. 2012 సెప్టెంబర్ నెల నుండి ప్రధాన ప్రాంగణం కరీంనగర్ కేంద్రంగా విశ్వవిద్యాలయ పరిపాలన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కరీంనగర్ నగరంలో 200ల ఎకరాల విస్తీర్ణంలో ఈ యూనివర్సిటీ విస్తరించి ఉంది. శాతవాహన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న 179 కళాశాలలు డిగ్రీ, పిజి, వృత్తి విద్యాకోర్సులను అందిస్తున్నాయి. అందులో 94 డిగ్రీ,44 పీజీ, 23 బీఈడీ,10 ఎంబీఏ, 2 లా,2 ఫార్మసీ,1 ఎం ఫార్మసీ,1 ఎంఈడీ,1 హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలు విద్యార్థులకు విద్యను అందిస్తున్నాయి. అదేవిధంగా డిగ్రీ కోర్సులు బీఏ,బీ.కామ్, బీఎస్సీ ఉండగా పీజీలో బీ.ఫార్మసీ, ఎంఏ (అర్థశాస్త్రం, ఇంగ్లీష్, సోషియాలజీ, తెలుగు, ఉర్దూ) ఎంబీఏ,ఎం.కామ్ వంటి కోర్సులను, ఎంఎస్సీలో (వృక్షశాస్త్రం, రసాయన శాస్త్రం, కంప్యూటర్ శాస్త్రం, ఆహారశాస్త్రం, సాంకేతికత, ఇన్‌స్ట్రుమెంటేషన్ భౌతికశాస్త్రం, గణితశాస్త్రం), వృత్తి విద్యా, వివిధ కోర్సులు కరీంనగర్‌లోని విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల ద్వారా అందించబడుతున్నాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో విజ్ఞానశాస్త్రం, వాణిజ్యశాస్త్రం నిర్వహణ శాస్త్రం, ఆర్ట్స్ సాంఘిక శాస్త్రం మొదలైన కోర్సులు బోధించే 16 మంది అధ్యాపకులు ఉన్నారు. ఈ విశ్వవిద్యాలయ పరిధిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 160కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. అదేవిధంగా యూనివర్సిటీ పరిధిలో 3 మెయిన్ క్యాంపస్‌లు ఉన్నాయి. యూనివర్సిటీ ప్రారంభంలో సంవత్సరం పద్ధతిలో వివిధ కోర్సుల ద్వారా విద్యను అందించిన యూనివర్సిటీ. ఆ తరువాత విద్యార్థులకు విద్యను అందించడానికి విశ్వవిద్యాలయం సెమిస్టర్ విధానాన్ని అనుసరిస్తుంది. 2008 జూలై నుండి ఇప్పటి వరకు ఆరుగురు వైస్ చాన్స్‌లర్‌లు (విసి) పదవి బాధ్యతలు యూనివర్సిటీలో నిర్వహించారు. అందులో రెగ్యులర్ విసిల నియామకాలు చాలా తక్కువే మరి. అటువంటి యూనివర్సిటీని అంచెలంచెలుగా గత విసిలు అభివృద్ధి చేసినప్పటికి అది నామమాత్రంగానే మిగిలిపోయింది. 2008లో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలైంది. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాస్త విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అనంతరం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విసీల నియామకంలో కొంత మేరకు అశ్రద్ధ వహించిందని చెప్పకనే చెప్పవచ్చు. రెగ్యులర్ విసీలను నియమించకుండా ఐఎఎస్‌లను ఇంచార్జ్‌లుగా నియమిస్తూ వచ్చింది. దీని కారణంగా జిల్లాలో పేరుకు మాత్రమే యూనివర్సిటీ నెలకొల్పారు అనే భావన చాలా మంది మేధావుల్లో వ్యక్తం అయ్యింది. అయితే యూనివర్సిటీ ప్రారంభం నుండి నెలకొన్న సమస్యలను, గడిచిన రెండున్నర సంవత్సరాల్లో ఏ విధంగా పరిష్కరించి అభివృద్ధి పథంలో యూనివర్సిటీని నడిపించారో అన్నటువంటి "అనేక విషయాలకు ప్రస్తుత వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సంకసాల మల్లేష్‌తో వార్త దినపత్రిక నిర్వహించిన ప్రత్యేక మాట ముచ్చట ప్రోగ్రాం ద్వారా మీ ముందుకు తీసుకువస్తుంది.

**1.ప్రశ్న.. యూనివర్సిటీలో నెలకొన్న ప్రధాన సమస్యలు ?**

ప్రధానంగా 12బి అనుమతి యుజీసీ నుండి రాలేదు. దీంతో నాక్ గ్రేడింగ్ లేదు. రూసో నిధులు కేవలం ఒక్క యూనివర్సిటీకి మాత్రమే రాష్ట్రంలో రాలేదు. గతంలో 4 కోర్సులైన ఇంగ్లీష్, తెలుగు, బోటనీ, మ్యాథ్స్‌లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ప్రభుత్వం నుండి అనుమతులు రాలేదు. అధ్యాపకుల కొరత ఉండేది. నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాల్లో భారీగా వ్యత్యాసాలు కనిపించాయి. వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఇలా అనేక సమస్యలు నేను విసిగా బాధ్యతలు తీసుకున్న తరువాత నా ముందున్న సవాళ్ళు .. సమస్యలు ..

**2.ప్రశ్న.. సమస్యలు ఎలా పరిష్కరించారు, 12బీ వచ్చిందా ?**

దేశంలో ఉన్న ఏ యూనివర్సిటీకి అయిన యూజీసీ ఇచ్చే 12బీ అనేది బేసిక్ రికగ్నేషన్ .. ఏదైనా యూనివర్సిటీ ప్రారంభం అయిన 180 రోజుల్లో 12బీ పొందాలి. అందువల్ల చాలా లాభాలు యూనివర్సిటీకి లభిస్తాయి. అయితే ఈ 12బీ హోదా నేను వీసీగా బాధ్యతలు తీసుకునే 2021 మే నాటికి కూడా రాలేదు. 2018లో ఉన్న అప్పటి విసి 12బీ హోదా కోసం అప్లయ్ చేసినప్పటికి వివిధ కారణాలతో యూజీసీ 12బీకీ అనుమతులు ఇవ్వలేదు. వాటిని పరిశీలించి అందులో ఎందుకు రిజెక్ట్ చేసిందో తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరిగింది. నాలుగు డిపార్టుమెంట్‌లు పీజీ కోర్సులు, 2009 సంవత్సరంలో ఇంగ్లీష్, తెలుగు, 2013లో మ్యాథ్స్, బోటనీలు ఇంట్రడ్యూస్ అయినప్పటికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదు. వీటితో పాటు మరో రెండు కోర్సులు ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆమోదం కొరకు ప్రభుత్వానికి నేను లేఖ రాస్తే వారు సానుకూలంగా స్పందించి వాటిని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల కింద అనుమతులు ఇచ్చారు. దీంతో 12బీ హోదా కోసం మళ్ళీ నేను తిరిగి అన్ని డాక్యుమెంట్స్‌తో పకడ్బందీగా 2022లో యూజీసీ 12బీ హోదా కోసం ధరఖాస్తు చేయడం జరిగింది. దీంతో ఇదే సంవత్సరంలో ఫిబ్రవరిలో 12బీ యూజీసీ ఇవ్వడం జరిగింది.

**3.ప్రశ్న.. 12బీ అనుమతితో వచ్చే లాభాలు ఏమిటి ?**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు దాదాపు రూసో రూ.20కోట్ల నిధులు మంజూరు చేసింది. కేవలం 12బీ లేకపోవడంతోనే శాతవాహన యూనివర్సిటీ ఆ నిధులు మంజూరు కాలేదు. ఈ నిధుల కోసం 12బీ తరువాత అప్లయి చేయడం జరిగింది. ఆ నిధుల సంక్షన్ కూడా ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఖేలో ఇండియా నిధులు రూ.12 కోట్లు కోసం అప్లయ్ చేయడం జరిగింది. 12బీ తో యూనివర్సిటీకి గుర్తింపుతో పాటు ఫండింగ్ కూడా వస్తుంది. పీఈసీఈటీకి ఎల్జిబిలిటీ వచ్చింది. డీఎస్‌టీకీ కెమిస్ట్రీ నుండి అప్లయ్ చేశాం. ట్రైబల్ డిపార్టుమెంట్ నుండి కోట్లు రూ.10కోట్లు గర్ల్స్ హస్టల్, 10 కోట్లు బాయ్స్ హాస్టల్ నిర్మాణాల కోసం సాంక్షన్ ఇచ్చింది. న్యాక్ గ్రేడింగ్ కోసం కూడా 12బీ తప్పనిసరి. ఇలా అనేక ప్రయోజనాలు 12బీ హోదాతో నా హయాంలో శాతవాహన యూనివర్సిటీ ఉద్యోగులందరి సహకారంతో లభించాయి.

**4.ప్రశ్న.. ఐదుగురు అధ్యాపకులను ఎందుకు సస్పెండ్ చేశారు ?**

చాలా మంచి ప్రశ్న అడిగారు .. అప్పటికి యూనివర్సిటీలో 18 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. కేవలం వీరి ఐదుగురు మాత్రమే నాకు శత్రువుల కాదు కదా .. వీరు 12బీ గుర్తింపు కోసం యూజీసీ ఎంక్వైరీ టీం వచ్చి వెళ్ళిన అనంతరం వివిధ కారణాలు చెప్తూ 12 బీ హోదా యూనివర్సిటీకి ఇవ్వదు అని యూజీసీకు 6 ధరఖాస్తులు పంపడం జరిగింది. ఈ విషయం మా దృష్టికి రావడం ఈ 6 ధరఖాస్తులో ఒకే పదం అనేక సార్లు వాడటంతో వారిని గుర్తించి వారు ఉపయోగించిన కంప్యూటర్‌లను సీజ్ చేసి, ఆధారాలు సేకరించి ప్రభుత్వానికి పంపిన తరువాతే వారి ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ అయిన వారిలో నలుగురు వేరే దగ్గర అధ్యాపకులుగా పని చేస్తున్నారు. కానీ ఒక్కరూ మాత్రమే నేను ఎం తప్పు చేయలేదు అని యూనివర్సిటీ మీద విషప్రచారం చేస్తున్నారు. ఎంక్వైరీ కమిటీ ఇచ్చిన అన్ని ఆధారాలు రుజువు కావడంతో మాత్రమే ఈసీలో పెట్టి ఐదుగురిని సస్పెండ్ చేయడం జరిగింది.

**5.ప్రశ్న.. న్యాక్ గ్రేడింగ్ వచ్చిందా ..?**

న్యాక్ గ్రేడింగ్ రావాలంటే ముందు 12బీ తోపాటు, 5 సంవత్సరాల్లో యూనివర్సిటీలో జరిగిన సెమినార్స్, ప్రోగ్రామ్స్, ఇతర ఆక్టివిటీస్‌తో పాటు స్టూడెంట్స్ డేటా, ప్రొఫెసర్స్ డేటా వారిని అందించాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే ఇచ్చిన సమాచారం ఆధారంగా ఎంక్వైరీ చేసి ఏ,బీ,సీ గ్రేడింగ్‌లు ఇస్తారు. అందుకే నేను 7 కమిటీలను ఏర్పాటు చేసి డెటా మొత్తం సేకరించడం జరుగుతుంది. ఆ డేటా సహాయంతో న్యాక్ ఏ గ్రేడింగ్ తప్పకుండా సాధిస్తాం .. న్యాక్ గ్రేడింగ్ సాధించడం కోసం డాక్యుమెంటేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. 7 కమిటీలు ఇందు కోసం పనిచేస్తున్నాయి. అందులో అందరూ ప్రొఫెసర్స్ కలిసి పనిచేస్తున్నారు.

**6.ప్రశ్న .. సిబ్బందిని ఏమైనా కొత్తగా నియమించారా ?**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019,2021 సంవత్సరాల్లో ఎటువంటి నియమాలు చేపట్టవద్దు అని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అందుకే ఎటువంటి నియామకాలు చేపట్టలేదు. అయితే ఈ నిబంధనలు అన్ని యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. యూనివర్సిటీలో టీచింగ్ స్టాఫ్ లేదు, విద్యార్థులకు సమస్యలు తలెత్తుతున్నాయి అని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే వాళ్ళు .. యూజీసీ నిబంధనల మేరకు రిటైరైన అడ్జెంట్ ప్రొఫెసర్స్‌ను తీసుకోమని చెప్తే యూనివర్సిటీలో ఆ నిబంధనల మేరకు నలుగురిని నియమించడం జరిగింది. ఈ మధ్య కొంతమంది అడ్జెంట్ ప్రొఫెసర్స్‌పై సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ, వార్త కథనాల్లో లక్షల్లో జీతాలు రిటైరైన వాళ్ళు తీసుకుంటున్నారని నిరాధారమైన వార్తలు రాస్తుండటంతో అధ్యాపకులుగా పనిచేయటానికి ఇష్టపడటం లేదు.

**7.ప్రశ్న.. మొదటి అంతస్తు నిర్మాణంపై వస్తున్న వార్తలపై మీ స్పందన ?**

ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ నుండి మొదటి అంతస్తు నిర్మాణం కోసం కాంట్రాక్ట్ ఎవరికి ఇవ్వలేదు. అంతేకాకుండా యూనివర్సిటీ నిర్మాణం కోసం అప్లయ్ చేసినప్పుడు మూడు అంతస్తుల నిర్మాణం కోసం ఫీజు చెల్లించడం జరిగింది. పరిపాలన విభాగంపై మొదటి అంతస్తు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న టీఎస్ఈడబ్ల్యూఐడీసీతో ఎంవోయూ చేయడం జరిగింది. వారు టెండర్స్ పిలిచి నిర్మాణ పనులను చేపట్టారు. ఇప్పటి వరకు క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ ప్రభుత్వ నిర్మాణం సంస్థతో పాటు రెండు థర్డ్ పార్టీ వాళ్లు చెకింగ్ చేసి క్వాలిటీ సర్టిఫికేట్ ఇచ్చిన తరువాతే వాళ్ళకు చేసిన నిర్మాణ పనులకు చెక్ ఇవ్వడం జరిగింది.

**8. ప్రశ్న ..విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించారా ?**

విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కోసం ఏ విధంగా సిద్ధపడాలో అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాము. ఈ మధ్యకాలంలో జరిగిన పోలీసు రిక్రూట్‌మెంట్‌లో సుమారు 60 మంది ఫిజికల్ టెస్టులో పాస్ అయ్యారు. వారి కోసం యూనివర్సిటీలో రిటైర్డ్ ఆర్మీ అధికారి ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో ఉచితంగా శిక్షణ ఇప్పించడం జరిగింది. ఆ రిజల్ట్స్ ఇంకా వెలువడలేదు. శాతవాహన యూనివర్సిటీలో గ్రూప్స్ పరీక్షల సమయంలో ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోసం 24 గంటలు లైబ్రరీ ఓపెన్ ఉంచడం జరిగింది.

**9.ప్రశ్న .. మీరు విసిగా ఉండి సాధించిన చెప్పుకోదగ్గ అంశాలు ?**

12బీ హోదా తీసుకురావడం జరిగింది. ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచడం జరిగింది. వారి ఉద్యోగ భద్రతకు సంబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నా పదవి కాలం ఈ సంవత్సరం మే నెలలో ముగిసే లోపు న్యాక్ గ్రేడింగ్‌తో పాటు, రూసో నిధులు కూడా మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. పరీక్ష జవాబు పత్రాలను ఆన్‌లైన్ వాల్యువేషన్ విధానం ద్వారా మూల్యాంకనం చేయడానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నాము. దీంతో ఫలితాలు తొందరగా ఇవ్వటమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుంది. విద్యార్థులకు ఉపాది అవకాశాల ప్రిపరేషన్‌లో అవసరమైన మేర యూనివర్సిటీ తరుపున, నా తరుపున సహాయ సహకారాలు అందిస్తున్నాను .

# పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మొదటి పేజీ తురువాయి..

తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేసి, పిల్లల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. వారికి అందిస్తున్న పోషకాహారంపై అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో సరుకులు ఉన్నాయా అని ఆరా తీశారు. వాటి సరఫరాపై డిడబ్ల్యూఓ లక్ష్మీరాజంను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం వివరాలు, వారితో రోజూ చేయించే కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. అనంతరం పిల్లలకు కూరగాయలు, పండ్ల చిత్రాలు చూపించి, వాటి పేర్లు చెప్పమని అడిగారు. పలకపై ఎ, బి, సి, డిలు రాసి పిల్లలకు చూపించి, ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఇక్కడ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాల కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని సౌకర్యాలను పరిశీలించారు. బడిలో సమస్యలపై హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ...** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అనీమియా ముక్త్ భారత్' పోస్టర్లను బద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమీ, వైద్య శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, ఐడిసిఎస్ ఆర్‌బిఎస్‌కె అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఏ విధంగా వ్యవహరించాలో, దుష్ప్రచారాలను ఏ విధంగా తిప్పి కొట్టాలో అన్నటువంటి అనేక విషయాలపై ఆయన చర్చించి, దిశ నిర్దేశం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపించామన్నారు. నీళ్ళ, నిధులు, నియామకాల కోసమే 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని పెట్టారని, తెలంగాణ ప్రజల విముక్తి కోసం తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రచారం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పదేళ్లు తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పట్టుదలతో పని చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ప్రచారాలను తిప్పి కొట్టి, అసలు నిజాలేంటో ప్రజలకు కళ్ళకు కట్టే విధంగా చెప్పాలన్నారు. సోషల్ మీడియా ఇప్పుడున్న తరుణంలో చాలా ప్రభావం చూపుతుందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతి బూత్ ఇంచార్జి సోషల్ మీడియా వారియర్‌తో ఫోన్‌లో మాట్లాడతారని తెలిపారు. మూడులక్షల పైచిలుకు పైగా జనాభా ఉన్న కరీంనగర్‌ను స్మార్టసిటీ జాబితాలో చేర్చి నగర అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో పార్లమెంట్‌లో అభివృద్ధి పనుల కోసం గలామెత్తడం జరిగిందన్నారు. రాబోయే తరాలు బాగుండాలనే సంకల్పంతో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి, కృష్ణ నదులపై ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి లక్షల ఎకరాలకు సాగునీళ్ల ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. దేవుళ్లపై రాజకీయాలు చేయబోమని, యాదగిరిగుట్ట నిర్మాణం చేసి ఎక్కడ కూడా రాజకీయం చేయలేదని తెలిపారు. ప్రజాలతా ఆశీర్వదించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ విజయ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, సతీష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదు

మొదటి పేజీ తురువాయి..

**కరీంనగర్ రూరల్‌ప్రభాతవార్త** జిల్లా కేంద్రాల్లో ఐటీ టవర్ నిర్మించినా అనుకున్న మేరకు సాఫ్ట్వేర్ కంపెనీలు ఎందుకు రావడంలో అధ్యయనం చేసి ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఐటీ టవర్లు నిర్మించినంత మాత్రాన ఐటీ వృద్ధి జరగదని, వాటిని బలోపేతం చేసేందుకు యత్నిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐటీ రంగం హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాలకు మాత్రమే పరిమితం కాకూడదని, త్రీ టౌన్ పట్టణాలకు కూడా విస్తరించి అక్కడ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భాజపా భారాసలు తమ ఉనికి కాపాడుకోవడానికి ఆరాటపడుతున్నాయని, పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తున్న క్రమంలో కరీంనగర్‌లో కొంతసేపు ఆగి మీడియాతో మాట్లాడారు. కేవలం మేనిఫెస్టో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అవుతున్నాయని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మాత్రమే సమీక్ష జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల్లో మంచి విషయాలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామన్నారు. కరీంనగర్‌లో ఐటీ కరీంనగర్‌ను బలోపేతం చేసేందుకు హెచ్‌సిఎల్ లాంటి పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచిని కొనసాగిస్తామని, దావోస్‌లో వచ్చిన పెట్టుబడులపై బీఆర్ఎస్ వ్యాఖ్యలు అర్థరహితమని శ్రీధర్‌బాబు విమర్శించారు. అలాగని ఆ పని మేమే చేశామని బీఆర్ఎస్ చెప్పుకుంటే అవివేకమౌతుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. బైపాస్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు పూలమాలలతో శ్రీధర్ బాబును సత్కరించారు.

## బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: బాలికలు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్య అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ మనకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేస్తూ బేసిక్ ఎడ్యుకేషన్ సాధించాలని అన్నారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఉన్న భవనం ఒకే రోజులో నిర్మించలేదని, పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొని మూడు సంవత్సరాలు కృషి చేయడం వల్ల మనం ఉన్న భవనం ప్రస్తుత రూపం సంతరించుకొందని, రాబోయే ఐదు, పది సంవత్సరాలలో మనం ఏ స్థాయిలో ఉండాలనుకున్నామో నిర్దేశించుకొని, దాని సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, సిడబ్ల్యూసి చైర్మన్ శ్రీధర్, సిడిపిఓలు కవిత, స్వరూప రాణి, డిఆర్‌బి సుగుణ, డిహెచ్‌ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ దయా అరుణ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సిహెచ్‌ఎల్ కో ఆర్డినేటర్ ఉమా, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, సిహెచ్.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యారాణి, అకౌంటెంట్ ఎం.సమత, సంబంధిత అధికారులు, విద్యార్థినులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్ అరెస్ట్

### అక్రమ భూదందాలు చేసే వారిపై పోలీసుల ఉక్కుపాదం



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్‌కు చెందిన మరో కార్పొరేటర్ అరెస్ట్ అయ్యారు. భూదందాల్లో వసూళ్లకు పాల్పడడంతో కేసు నమోదు చేశారు. సీతారాంపూర్ ఏరియా కార్పొరేటర్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అనుచరుడు జంగిలి సాగర్‌ను అరెస్ట్ చేశామని కరీంనగర్ పోలీసులు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జంగిలి సాగర్‌పై 447, 477, 386, 506 ఐపీసీ సెక్షన్లలో కేసు నమోదు చేశారు. బుధవారం కరీంనగర్ కోర్టులో హాజరు పర్చగా కరీంనగర్ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. సాగర్‌ను కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. దాదాపు మూడు రోజులుగా పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకుని తిరుగుతున్న జంగిలి సాగర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే జంగిలి సాగర్ భూ దందాలపై పలు ఫిర్యాదులు అందడంతో అన్ని కేసుల్లోనూ విచారణ జరిపించే అవకాశాలు ఉన్నట్లుగా సమాచారం. లింగారెడ్డి కరీంనగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో పటు వీడియో ఫుటేజీని కూడా పోలీసులకు అప్పగించారు. ఇందులో లింగారెడ్డికి పూర్వీకుల నుండి సంక్రమించిన భూమి విషయంలో తనకు రూ.40 లక్షలు ఇవ్వాలని జంగిలి సాగర్ డిమాండ్ చేశారు. అయితే అంత మొత్తం ఇచ్చుకోలేనని చెప్పి వేడుకున్న వినిపించుకోకుండా లింగారెడ్డికి సంబంధించిన భూమిలోంచి రోడ్డును వేయించిన సాగర్ రూ.10లక్షలు వసూలు చేశాడు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై తనకు మామూళ్ళు ఇవ్వనట్లయితే భూముల నుండి రోడ్డు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా వీడియోలో రికార్డు అయింది. తనకు డబ్బులు ఇచ్చే విషయాన్ని కూడా ఆ వీడియోలో మాట్లాడిన సాగర్ తన కూతురు అకౌంట్‌కు కొంత డబ్బులు బదిలీ చేయించుకోవడం గమనార్హం.

## రహదారి సర్వే అడ్డుకుని...రైతుల నిరహార దీక్ష




మెట్‌పల్లి - ప్రభాతవార్త : 63వ జాతీయ రహదారి కోసం సంబంధితాధికారులు మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల, మేడిపల్లి గ్రామాల మీదుగా బుధవారం సర్వే చేస్తుండగా ఆయా గ్రామాలకు చెందిన రైతులు అధికారులను సర్వే చేయకుండా అడ్డుకున్నారు. గ్రామాల్లోని విలువైన వ్యవసాయ భూములను రహదారి కోసం ఇవ్వమంటూ భూ సర్వేను నిలిపివేయాలని వ్యవసాయ భూములవద్ద రైతులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్డీఓ, జిల్లా స్థాయి సర్వేయర్లు అక్కడికి చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. నాలుగు వరుసల 63వ జాతీయ రహదారి నిర్మాణాలు జరగాలని, దీని కోసం భూ సేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడంతో అధికారులు వెనుదిరిగినా...రైతులు వినకుండా దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి సాగు చేసకుంటున్న భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నందున బైపాస్ రోడ్డు నిర్మాణాల ఆకృతిని మార్చాలని అధికారులను కోరినట్లు తెలిపారు. బైపాస్ రోడ్డుకు నిర్మాణంకు విలువైన వ్యవసాయ భూములు ఇచ్చేది లేదంటూ ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు తేల్చి చెబుతున్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం ఆకృతిని మార్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కోరినభూ సర్వేను నిలపక పోవడంతో రిలేనిరహార దీక్ష చేపట్టినట్లు రైతులు తెలిపారు. ఈ దీక్షలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో నిత్యావసర వస్తువుల దగ్ధం.. రూ. 2 లక్షల ఆర్థిక నష్టం


జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రామడుగు సంపత్ రావు అనే రైతు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న రూ. 2 లక్షల విలువైన వస్తువులు సామాగ్రి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఉదయం పొలం పనుల నిమిత్తం బయటకు వెళ్ళగా ఇంతలోనే ఇంత దారుణం చోటు చేసుకుందని బాధితులు సంపత్ రావు, భాగ్య తెలిపారు. ఈ సంఘటనాస్థలానికి జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, ఎల్‌ఈడి టీవీ, రూ. 30వేల నగదుతో పాటు బియ్యం, ఇతర వస్తువులు, నిత్యవసర సామాగ్రి దగ్ధం అయ్యాయి. ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని సంబంధిత అధికారులు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.



## నేరాలు-దారుణాలు

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

### నాల్గు తులాల బంగారం-నాల్గువేల నగదు అపహరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలో మంగళవారం తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన పిరంగి దేవలక్ష్మి కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి ఊరులోని అక్క ఇంటికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులకొట్టి బీరువాలోని నాల్గు తులాల బంగారం, నాల్గు వేల నగదు దొంగిలించినట్లు బాధితురాలు పోలీస్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన బాలయ్య ఇంటిలో దొంగతనం జరిగింది. ఇతని ఇంటిలో పెద్ద మొత్తంలో పోయినట్లు తెలిసింది.

## జాతీయ ఓటర్ దినోత్సవంను విజయవంతం చేయండి...

### తహశీల్దార్ తిరుమల రావు



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నేడు జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించబడుతుందని, అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ లలో ఓటరు దినోత్సవంనకు ప్రజలకు హాజరై విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ తిరుమల రావు కోరారు.

## గ్రందాలయం ఏర్పాట్లు పరిశీలించిన ఏజేసి

తిమ్మాపూర్,ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కార్యలయంలో వృదాగా ఉన్న భవనాన్ని పరిశీలించి గ్రందాలయం ఏర్పాటు చేసేందుకు తగు వసతులు సౌకర్యాలను పరిశీలించిన అదనపు కలెక్టర్‌ప్రఫుల్‌దేశాయ్.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కనకయ్య,ఎంపీడిఓ రవిందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

ముస్తాబాద్, ప్రభాతవార్త. ముస్తాబాద్ గ్రామానికి చెందిన దొక్కా స్వప్న కూతురు నందిని 3 సంవత్సరాల బాలిక తప్పిపోగా ముస్తాబాద్ పోలీసులు తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇంటి నుంచి ఆడుకుంటూ వచ్చిన ఆమె ఏడుస్తూ దారి తప్పి పోయి అటు ఇటూ తిరుగుతుండగా స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు బాలికను తిరిగి తల్లికి అప్పగించారు. బాలికను గుర్తించి అప్పగించినందుకు ఎఎస్ఐ వెంకట రమణ, కానిస్టేబుల్ బాల శ్రీను, కుమార్‌లను ఎస్ఐ అభినందించగా, స్వప్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.



## మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ అత్యవసర సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కోరుట్ల ఎమెమ్మెల్యే సంజయ్‌కుమార్ హాజరుకాగా, 3అంశాలను సమావేశంలో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల సమస్యలు తెలుసుకొని అట్టి సమస్యలను రాబోవు రోజుల్లో దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. చైర్మెన్ లావణ్య మాట్లాడుతూ ప్రజలచే మున్సిపల్‌కు చెల్లించాల్సిన పన్నులను వెంటనే చెల్లించే విధంగా సహకరించాలని కోరారు. పట్టణంలోని అగ్నిప్రమాదాలు జరిగినపుడు వెంటనే నివారించుటకు అగ్నిమాపక కేంద్రం కోరుట్ల ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ టి.రాజేశ్వర్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీఓ ఏ.ప్రవీణ్, టీపీఎస్.రమ్య, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్, మిషన్ భగీరథ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల డిపోలో డ్రైవర్స్ డే



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని డిపో గ్యారేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్‌రెడ్డి, కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ డ్రైవర్‌లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో మందిని వారి యొక్క గమ్యస్థానాలకు చేరవేస్తున్నారన్నారు. డ్రైవర్లకు తగిన సలహాలు, సూచనలిచ్చి ప్రమాదాలు అరికట్టాలని సూచించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లను గులాబీ పువ్వులతో అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జిపి.సింగ్, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ ఐఆర్‌కే.రెడ్డి, టీఐటూ ప్రమీల, సెక్యూరిటీ కానిస్టేబుల్ సాగర్‌ఝు, సూపర్‌వైజర్లు, కండక్టర్లు, డైవర్లు, మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలి

### మేధావులు, ఉన్నత విద్యా వంతులను గుర్తించాలి

### బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఈశ్వర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బీఎస్పీ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ స్టేట్ జనరల్ సెక్రటరీ ఈశ్వర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సమీక్ష సమావేశం జిల్లా కేంద్రంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీని బలోపేతం చేయడం, క్యాడర్ క్యాంప్‌ల నిర్వహణ, జన కల్యాణ్ దివాస్, ఉద్యోగ, విద్యావంతులను గుర్తించడం, పార్టీ బలోపేతానికి నిధులసమీకరణ తదితర అంశాలపై ముఖ్య అతిథులు బీఎస్పీ స్టేట్ జనరల్ సెక్రటరీ ఈశ్వర్, నార్త్, వెస్ట్ జోన్ కన్వీనర్ కేతావత్ కృష్ణా నాయక్, పెద్దపల్లి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి ఊరమల్ల విశ్వం, జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా ఇన్‌చార్జి మొలుమూరి చంద్రశేఖర్ తదితరులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్ను స్వరూప, కాంపల్లి అనిత, అట్టెం రమేష్, రామిల్లి రాకేష్, బొంకూరి దుర్గయ్య, ఆముదల అరుణ, రామిల్ల శారద, కాల్వల శారద, బొంకూరి సాగర్, విష్ణు, గడ్డం శేషాద్రి తదితరులున్నారు.



## సాధారణ నిధులు టాయిలెట్లకు కేటాయించడం సరికాదు



కోరుట్ల, ప్రభాతవార్త

మున్సిపల్ అత్యవసర సమావేశంలో మున్సిపల్‌లో జనరల్ ఫండ్‌లో డబ్బులు లేక సిబ్బందికి నెల జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని, ఇట్టి పరిస్థితుల్లో సాధారణ నిధులు టాయిలెట్లకు కేటాయించడం సరికాదని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు అన్నారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పస్తుత పరిస్థితుల దృష్ట్యా పట్టణ ప్రగతి మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 7లక్షల 50వేలు పబ్లిక్ టాయిలెట్ల నిర్వాహణ కోసం కేటాయించాలని సమావేశంలో ప్రవేశపెట్టిన మొదటి అంశం రద్దు చేయాలన్నారు. టాయిలెట్ల నిర్వాహణ పేరుతో నిధులు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అట్టి అంశాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, తిరుమల వసంతగంగాధర్, నజీయాపర్వీన్‌నయీం, సంగ మాలతిలింగంలు డిమాండ్ చేశారు.

## శ్రీవేంకటేశ్వరాలయానికి నిధులు మంజూరీ చేయాలంటూ మంత్రికి వినతి



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం, అప్పటి దేవాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో నిర్మితమైనటువంటి టీటీడీ కళ్యాణ మండపం అభివృద్ధి కోసం నిధులు మంజూరీ చేయాలంటూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిలాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దర్శనార్థం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు వచ్చారు. జువ్వాడి ఇచ్చిన వినతిపత్రానికి స్పందించిన మంత్రులు త్వరలోనే నిధులు మంజూరీ చేయిస్తామని హామి ఇచ్చినట్లు నర్సింగరావు తెలిపారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సదుల వెంకటస్వామి, వాసిద్, శ్రీరాముల అమరేందర్, నేమూరి భూమయ్య, సంతోష్‌రావు, అయిండ్ల గణేష్, వీరబత్తిని దశరథం, తునికి సాయి తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ lలో ఉత్తమ ఉద్యోగులు వీరే

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణతదంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులను యాజమాన్యం ప్రకటించింది. ఉత్తమ ఉద్యోగులు జిడికె 1, 3వ ఇంక్లయిన్ కోల్ కట్టర్ పొనగంటి లింగయ్య, జిడికె 2, 2ఎ సపోర్ట్‌మెన్ మీసాల మల్లయ్య, జిడికె 11వ ఇంక్లయిన్ కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ చింతల తిరుపతయ్య, జిడికె సిఎం జనరల్ మజ్దూర్ సూరం మోహన్, జిడికె 1, 3వ ఇంక్లయిన్ సపోర్ట్‌మెన్ బొటికా మొండి, జిడికె 2, 2ఎ కోల్ కట్టర్ ఎరవెల్లిట రాజయ్య, జిడికె 11వ ఇంక్లయిన్ ఎలక్ట్రిషియన్ ఖాజా తాజుద్దీన్, జిడికె సిఎం చైన్ మెన్ బోనుకల వెంకటస్వామి, అదేవిధంగా ఉత్తమ సింగరేణీయన్‌గా పేరాటి భగవాన్ రెడ్డి జిడికె 11వ గని ఎల్‌హెచ్‌డి, ఎస్‌డిఎల్ ఆపరేటర్, ఉత్తమ అధికారిగా జిడికె సిఎం కాలరీ మెనేజర్ అనిల్ గబాలే ఎంపికయ్యారు. వీరిని గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించనున్నారు.




## వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎల్ఈడి టీవీపై గ్రామస్తులకు అవగాహణ కల్పించారు. ఈ మేరకు ఉజ్వల యోజన, పిఎంజెవై, పసల్ యోజన పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వియోగించుకోవాలని అన్నారు. అలాగే వెంకటాపూర్, ధర్మారం గ్రామల్లో జిపిడిపి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తోట శారదలింగారెడ్డి, ఇప్ప మంగరాజేంధర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నీరజ, కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జైగణేశ భక్త సమితి క్యాలేండర్ ఆవిష్కరణ



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో తెలంగాణ రాష్ట్ర జైగణేశ భక్త సమితి రాష్ట్ర కార్యదర్శి రేగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 2024 నూతన క్యాలేండర్‌ను కోరుట్ల ఎమెమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వేయాలని వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణ దినదినాభివృద్ధి చెందుతూ వాణిజ్య పట్టణంగా రూపుదిద్దుకుందని, ఎంత పెద్ద పట్టణంలో అగ్నిమాపక కేంద్రం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్‌కు మున్సిపల్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పట్టణంలో ఆనంద్‌షాపి ంగ్ మాల్, బస్ డిపో, బీడీ కార్ఖానా, గడిబురుజు వద్ద గల టింబర్ డిపో, బైక్ షోరూంలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయని, సకాలంలో అగ్నిమాపక కేంద్ర వాహనం రాకపోవడంతో ఆస్థి నష్టం వాలిట్టిందన్నారు. రాబోవు రోజుల్లో అగ్నిప్రమాదాలు జరిగినపుడు వెంటనే నివారించుటకు పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.



# ప్రతి సంక్షేమ పథకం అర్హులైనవారు లబ్ధిపొందాలి




మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యంతో పాటుగా జిల్లా అదనపు కలెక్టర్లు దివాకర్, బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రగతి గురించి, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తర్వాత చేపట్టిన ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం సంబంధించిన వివరాలు, అభివృద్ధి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల పేదలకు పొందిన లబ్ధి తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరిగే అభివృద్ధి అంశంలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం చివరి లబ్ధిదారునికి చేరవేయడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించేది. బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించేది అధికార యంత్రాంగమైనని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంపు పథకాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టి నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకం అందేలా చేపట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. అలాగే సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉన్న జగిత్యాల జిల్లాలోని ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని త్వరలోనే పున:ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అవసరమైన కార్యక్రమాల గురించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలని శాసనసభ్యులకు సూచించారు. అంతేకాకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడే కార్యక్రమం అయినా ఎవరైనా సూచనలు చేయవచ్చని ఒక పాజిటివ్ దృక్పథంతో ప్రభుత్వం ముందుకు వెళుతూ అన్నివర్గాల నుంచి సూచనలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పారిశ్రామిక రంగంను కూడా జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పరచాలని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు అన్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్, డా.సంజయ్ తమ తమ నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులను కొనసాగించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. ఒక జగిత్యాల నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం సంబంధించి నిధులు, గత 2009 సంవత్సరంలో చేపట్టిన నిర్మాణాలు, లబ్ధిదారులకు అందించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వివరించారు. ఇంకా మంత్రి శ్రీధర్‌బాబు తనదైన శైలిలో అధికారులతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న తీరును అభినందిస్తూ జిల్లా కలెక్టర్‌తో పాటుగా అధికార యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. అంతేకాకుండా ప్రభుత్వం అంటే రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ కాదని, ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేస్తూ అన్ని వర్గాల వారి సంక్షేమం కోరడమే తమ ధ్యేయమని మరోసారి స్పష్టం చేశారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అదనపు కలెక్టర్‌లు దివాకర్, బిఎస్ లతతో పాటుగా అదికార యంత్రాంగం శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించారు.



## ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబుని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును ధర్మపురిలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, మండలా ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, జబ్బర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విధులకు డుమ్మా కొట్టి పార్టీ చేసుకున్న మండల సిబ్బంది







## చోద్యం చూస్తున్న అధికారులు

ఎలిగేడు, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి విధులకు డుమ్మా కొట్టి బుధవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలోని మామిడితోటలో జల్సాలు చేసుకుంటున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శిలు పారిశుద్ధ్య కార్మికులు ఉపాధి హామీ సిబ్బంది పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ముప్పిరితోట మామిడితోటలో ఎలిగేడు ఎంపివో అనిల్‌రెడ్డి సిబ్బందికి మందు విందుతో పార్టీ ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం సరిగ్గా లేక దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్షేత్రస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవండం, మధ్యాహ్నం పై అధికారుల అనుమతి తీసుకోకుండా మండలంలోని అధికారులకు పార్టీ ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల కోసం ఆఫీసుకు వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందిపడి వెనుదిరిగారు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించవలసిన సిబ్బంది పర్యవేక్షించవలసిన గ్రామ కార్యదర్శిలు విధులకు ఎగనామం పెట్టి పార్టీ పనుల్లో మునిగి తేలడంపై మండల ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నార పార్టీ పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను చిన్న వ్యాన్లను వాడుకోవడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులకు పార్టీ ఇవ్వాలనుకుంటే సెలవు దినం ఇవ్వకుండా విధులకు ఎగనామం పెట్టి పార్టీలు చేసుకోవడం ఏంటాని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీలో డీజిల్ పేరిట పెద్ద మొత్తంలో బిల్లు పెట్టారని ఆరోపణలు ఉన్న పార్టీ పనులకు గ్రామపంచాయతీ వాహనాలు వాడుకోవడంపై అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి గ్రామాల్లో అభివృద్ధి పనులు పర్యవేక్షించవలసిన సిబ్బంది విచారణల పేరు చెప్పి మామిడితోటలో పార్టీలో ఉండడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా నేను ఎలాంటి నిర్ణయమైనా తీసుకోవచ్చని ఎంపివో అనిల్‌రెడ్డి అనడం కోసమెరుపు ఈ విషయమై స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ ను వివరణ కోరగా విధులకు డుమ్మా కొట్టి పార్టీలు చేసుకున్న అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# జగిత్యాల వార్త



## పట్టణాభివృద్ధికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దాం

ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణాభివృద్ధికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. బుధవారం మెట్‌పల్లి పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరగగా ఎమ్మెల్యే డా.సంజయ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 2వ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య మాట్లాడుతూ తమ వార్డులో స్మశాన వాటిక నందు బోరురిపేరు, కరెంట్ హైటెన్షన్ వైర్లు షిఫ్ట్ చేయాలనితెలిపారు. అలాగే 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మాట్లాడుతూ తమవార్డులో పెద్ద డ్రైనేజీ పనులు, కొత్త పెన్షన్లు ఇప్పించాలని తెలిపారు. 14వ వార్డు కౌన్సిలర్ మర్రిపోచయ్య మాట్లాడుతూ మున్సిపల్‌కి 10కోట్ల నిధులు మంజూరు అవ్వగా అట్టి నిధులతో మంజూరైన సిసిరోడ్డు, స్మశాన వాటికలు వేయాలని అలాగే వెంకటేశ్వర గుండు వరకు నూతన స్థంభాలు వేసి స్ట్రీట్ లైట్‌లు పెట్టాలన్నారు. వెల్లుల్ల రోడ్‌లో హిందూ స్మశానవాటికలో విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. అలాగే 4వ వార్డు కౌన్సిలర్ పురుషోత్తం మాట్లాడుతూ తమ వార్డులో ప్రభుత్వ పాఠశాల లో టీచర్లు విధులకు సక్రమంగా రావడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 5వ వార్డు కౌన్సిలర్ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అదనపు క్లాస్ రూములు, మూత్రశాలలు నిర్మించాలని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు తెలిపిన సమస్యలను చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు పరిశీలిఆంచి అట్టి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని సభాముఖంగా తెలిపారు. ఇట్టి విషయమై అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ పట్టణంలోని 26వార్డులలో అభివృద్ధిపనులపై దృష్టి సారించామని కౌన్సిలర్ సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి చేస్తామని మిషన్ భగీరథ పనులు ఎండాకాలం వచ్చేలోగా పూర్తి చేయాలని అవసరం ఉన్న చోట కరెంట్ స్థంబాలు వేయించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలకు సమయంకు రాని టీచర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కమీషనర్ ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, వాటర్‌గ్రీడ్ డిఇ, విద్యశాఖ డిపార్ట్‌మెంట్, విద్యుత్‌శాఖ డిపార్ట్‌మెంట్ ఏఈ అమరేంధర్, ఇతర ఉన్నత అధికారులు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## 'చిరుత' సంచారంతో రైతుల భయందోళన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మండలంలోని మేడిపల్లి గ్రామశివారులోని అటవీ ప్రాంతంలోని వ్యవసాయ పొలంలో చిరుతపులి పాదం గుర్తులు బుధవారం కలకలం రేపింది. గ్రామ శివారులోని అటవీ సమీపంలో ఉన్న పీసు భూమయ్య అను రైతు వ్యవసాయ తోటలో పాదం గుర్తులు కనిపించగా చిరుతపులి అని భావించి గ్రామస్థులకు సమాచారం అందించగా గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. డిఆర్డీఒ మహ్మద్ హఫీజ్‌ద్దిన్, బీట్ అధికారి శివరాజ్, రత్నాకర్‌లు సంఘటన స్థలంను పరిశీలించారు. చిరుతపులి పగుమార్కులను(అడుగులు) పరిశీలించారు. ఇది హైన(తోడెలు) జంతువులాగా ఉందని గుర్తించి, చిరుతపులులు కాదని అధికారులు పేర్కొన్నారు. ఏజంతువు అనేది గుర్తించేందుకు అటవీ పరిసర ప్రాంతంలో పూర్తి నిఘా



పెడుతున్నట్లు మహ్మద్ హఫిజోద్దిన్ తెలిపారు. గత పదిహేను రోజులుగా మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల అటవీ ప్రాతంలో చిరుత సంచరిస్తూ కనిపించడంతో ఆయా గ్రామాల్లోని రైతులు, గ్రామస్థులు భయందోళనకు గురవుతున్నారు. రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్ళకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రదేశంలో నిఘా పెడుతామని ప్రజలు భయందోళనకు గురికావద్దని అటవీశాఖ అధికారులు పలు సూచనలు చేశారు. చిరుత కనిపిస్తే సమాచారం అందించాలని రైతులకు సూచించారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

## సుద్దాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

## ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కోనరావుపేట, ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మహిళ సంఘ భవనం, పల్లె దవాఖాన, క్రీడా ప్రాంగణంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాల్లో మొదట వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. అందుకే మహిళలకు మహిళ సంఘాల ద్వారా ఆర్థిక చేయూతతో పాటు, వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మహిళలు స్వయం ఉపాధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల పై దృష్టి సారించాలనీ, అప్పుడే శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని, అందులో అనుమానాలు పెట్టుకోవద్దన్నారు.ఎమ్మెల్యేగా మొదటి సారిగా గ్రామానికి రావడంతో విద్యార్థులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీపీ చంద్రయ్య, ఎంపీటీసీ కాశవేణి మమత, ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీరటి సంజీవ్, నాయకులు ఉప్పుల శంకర్, కాశవేణి మహేష్‌యాదవ్, చేపూరి గంగాధర్, ఎల్లయ్య, నందయ్యగౌడ్, సత్యం, మున్నూరుకాపు మండలాధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు, గంగయ్య, సుంకరిరెడ్డి, కచ్చకాయల మహేష్, భూమేష్‌గౌడ్, విజయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

## గుండేటి ఐలయ్య యాదవ్

**ఓదెల, ప్రభాత వార్త:**

రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 14 మణిపూర్ నుండి ఢిల్లీ వరకు ఈశాన్య రాష్ట్రాలు నుండి నడుస్తున్న భారత్ జోడ్ యాత్ర సందర్భంగా అస్సాం రాష్ట్రంలో శాంతియుతంగా నడుస్తున్న యాత్ర సందర్భంగా అక్కడి రాష్ట్ర సిఎం రాహుల్ గాంధీకి భద్రత కల్పించి ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిది, దాన్ని విశ్రమించి రాహుల్ గాంధీని అడ్డుకొని శాంతియుతంగా ఢిల్లీ వరకు యాత్ర కాలినడకన నడుచుకుంటూ పోతుంటే అక్రమంగా బణయించి కేసును పెట్టారని, ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని కాబోయే దేశ ప్రధాని ఆనాటి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించాలని బడుగు, బలహీన వర్గాల్లో ఆనందం కళ్ళనిండా చూడాలని, జరుగుతున్న అన్యాయాలపై ప్రతి పేదవాడికి కడుపునిండా తిండి, జీవన ఉపాధి అన్ని తీర్ల ఉన్న ఆనాడు కష్ట పరిస్థితుల్లో ఉన్న ఇందిరాగాంధీ భారత దేశ ప్రజల అందరిని సుఖసంతోషాలతో జీవించే విధంగా కృషి చేశారని, సోనియా గాంధీ నాయకత్వంలో రాహుల్ గాంధీ యాత్ర చేసి భారతదేశంలోని ప్రభుత్వం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నారని ఆయన కృషి మరువలేనిదని, ఇలాంటి కేసులు ఎన్ని పెట్టిన రాహుల్ గాంధీని ఏం చేయలేరని, యాత్రను చూసి భారతదేశంలో ఉన్న పార్టీలన్ని భయపడుతున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్, కర్ర లక్ష్మిరెడ్డి, కనుకుంట్ల శ్రీనివాస్, గడ్డం బన్ని తదితరులు పాల్గొన్నారు.



# చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చు



## అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**ఓదెల, ప్రభాత వార్త:**

బాలికలు మంచిగా చదవడంతో పాటు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. బుధవారం ఓదెల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్య ఆలయంలో పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, విద్యార్థినీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించిన అదనపు కలెక్టర్ పాఠశాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ. చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అన్నారు.

విద్యార్థినీలు తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్ధేశించుకున్న లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుక దేవి, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఆకుల మహేందర్, ఎస్ఓ జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

## అండగా నిలిచిన నాయకులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుంచం దేవయ్య కుటుంబానికి స్థానిక నాయకులు అండగా నిలిచారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన కుంచం దేవయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందనీ, అలాగే ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు దృష్టికి తీసుకవెళ్లి, ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బందెల సదానందం, అజీమ్‌బాష, మానుక సత్యం,కదిరి అనిల్, రాజేశం, జాన్, మహేందర్,ప్రభాకర్,ప్రశాంత్, పోచయ్య పాల్గొన్నారు.

# ఈనెల 31న ఓదెల మల్లన్న హుండీ లెక్కింపు



**ఓదెల, ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 31 మంగళవారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. సదయ్య తెలిపారు. ఆసక్తి గల భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొనవలసిందిగా తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాలకు బ్యాండ్ బహుకరణ



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి పసుల ప్రణయ్ రూపాయలు 7వేల విలువ గల రెండు బ్యాండ్స్‌లను బుధవారం అందజేశారు. పాఠవాలకు బ్యాండ్‌ను విరాళంగా అందజేసిన ప్రణయ్‌ను సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, పాఠశాల చైర్మన్ కుసుంబ మధు, నాయకులు లాండే తిరుపతి, సత్తయ్య, వసంత్‌లు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ట్రాఫిక్ నియమాలు..సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు...

**విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్.. సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాజు**





**సిరిసిల్ల బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ట్రాఫిక్ ఎస్ఐ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని బడ్స్ అండ్ ప్లవర్స్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్‌లో బాగంగా ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్, సైన్‌బోర్డు ఎంవి యాక్ట్, హెల్మెట్, వాహనాల చట్టాలు తదితర అంశాలపై ట్రాఫిక్ ఎస్ఐ రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్ పై అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు.

రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థులకు వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై తల్లిదండ్రులకు, బందువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్, ఎన్జీఓ ఓరుగూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బస్సుల కోసం బిఆర్ఎస్వి ఆద్వర్యంలో రాస్తారోకో

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :**

బస్సుల కోసం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆద్వర్యంలో ఆందోళన నిర్వహించారు. బుధవారం పాతబస్టాండ్‌లో నాయకులు కంచర్ల రవిగౌడ్ ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో జరిపారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ బస్సులు లేక విద్యార్థులు చాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూడడంతో తరగతులకు కూడ వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని అదనంగా బస్సులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదనంగా బస్సులు నడిపించాలని డిపో అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికి పలితం లేదన్నారు. విద్యార్థుల కోసం అదనంగా బస్సులు వేయకపోతే బస్సు డిపోను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్, నరేష్, జగన్, తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు.



## విత్తన శుద్ధిపై అవగాహన

**రుదర్రంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల పాలన జగిత్యాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారంనువ్వులలో విత్తన శుద్ధి చేసి విత్తడంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వులలో తొలిదశలో ఆశించే తెలగుల్ల నుండి పంటను కాపాడుకోవడానికి కిలో విత్తనానికి 3గ్రా మంకోజెబ్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. పంట తొలి దశలో రసం పీల్చే పురుగుల బారి నుండి కాపాడుకోవడానికి ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యమ్రంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, విద్యార్థులు అఖిల, సింధూజ, అమూల్య, సుష్మప్రియాంక, రైతులు పాల నర్సు, గంగు, రాజు, కుర్తిలాల్, రవీంధర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కెకె మహేందర్ రెడ్డిని సన్మానించిన మైనంపల్లి



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిని ఆ పార్టీ నేత మైనంపల్లి హన్మంతరావు సన్మానించారు. మైనంపల్లి ఆహ్వానం మేరకు కెకె ఆయన నివాసానికి వెళ్ళారు. ఈ సందర్భంగా కెకెను మైనంపల్లి ఘనంగా సన్మానించారు.

## పెండింగ్ పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలి



**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

మొదటి దశలో ఎంపికైన మన ఊరు మన బడి పాఠశాలల్లో పెండింగ్ పనులు రెండు వారాల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ రామగుండం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలలో మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో పనుల పురోగతిపై సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వర్కింగ్ ఏజెన్సీలతో సంబంధిత అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి దశలటో ఎంపికైన పాఠశాలల్లో పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న చిన్ని చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖక అధికారి డి.మాధవి, రామగుండం మున్సిపల్ కమిషనర్, ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీలు, ఏఈలు, డిఈలు, ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్‌లు, సంబంధిత అధికారులున్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్**

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రస్తుత యాసంగిలో రైతులు వరినాట్లు జోరుగా సాగుతున్నందున అందుకు అనుగుణంగానే యూరియా నిల్వలు కూడా ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి, మల్యాల మండల ప్రత్యేక అధికారి పాక సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 51 సింగిల్ విండోలతో పాటు మార్క్‌ఫెడ్ డీలర్ల ద్వారా కూడా యూరియా ను అన్ని గ్రామాల రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లాకు 27,171 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని, అంతేకాకుండా మార్క్‌ఫెడ్ లో 7400 ఎంపిఎస్ బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, ప్రైవేటు డీలర్ వద్ద 3340 మెట్రిక్ టన్నుల యూరియా కూడా ఉందని, సింగిల్ విండో చైర్మన్లు, వ్యవసాయ అధికారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియాను రైతులకు ఇబ్బందులు లేకుండా పొందుటకు కృషి చేయాలని ఆయన కోరారు.

## ఎఐటియుసి క్యాలెండర్‌లను ఆవిష్కరించిన ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ




**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఎఐటియుసి నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్, ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మాధన మహేష్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, ఏరియా ఆసుపత్రి ఇన్‌ఛార్జి దాసరి అనిల్, నాయకులు డి.సారయ్యతోపాటు ఆసుపత్రి స్టాఫ్ తదితరులున్నారు.

## పల్లె ప్రకృతి వనం పరిశీలన

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్ గ్రామాల్లో కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం స్థలంను జడ్పి సీఈఓ రఘువరణ్ పరిశీలించారు. బుధవారం వెల్లుల్ల గ్రామంలోని పల్లె ప్రకృతి, సంపద వనాలను ఎంపిడిఓ భీమేష్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సంపద వనంలోని మొక్కలు,పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు ఎండి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని రైతులు పండించిన కూరగాయలను విక్రయించుకోవడానికి మార్కెట్ ఏర్పాటు కోసం అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని స్థంపరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం మెట్‌పల్లి ఎంపిడిఓ కార్యాలయం సందర్శించి మండలంలోని అభివృద్ధి పనుల గురించి ఎంపిపి మారుసాయిరెడ్డితో పాటు ఎంపిటిసిలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, ఎపిఓ తిరుపతిరావు, కార్యదర్శి ఆశోక్‌గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పోతారం జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించిన మండల ప్రత్యేకాధికారి

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని పోతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ముత్తారం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసి, పలుసూచనలు చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి వారికి పలు సూచనలు చేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి కష్ట పడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ భైరి వేణు మాధవ్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మిరాజం, గ్రామ కార్యదర్శి జీవన్ ప్రసాద్, టీచర్స్ శ్రీనివాస్, రాజ్‌కుమార్, దేవేందర్ తదితరులున్నారు.



# అర్చకులకు ఐదు లక్షల రూపాయల ఆరోగ్యభీమా అమలు చేయాలి

**- రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబుకు వినతి**



**చొప్పదండి ప్రభాతవార్త:** దూప దీప నైవేద్య అర్చకుల కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల విలువైన ఆరోగ్య భీమా అమలు చేయాలని రాష్ట్ర ఐటి శాఖమాత్యులు దుద్దిళ్ళ శ్రీదర్‌బాబుకు డిడిఎన్‌అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింహచలం ప్రభాకరచార్యులు జిల్లా అద్యక్షులు నాగరాజు సంపత్ కుమారాచార్యులు వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శ్రీదర్‌బాబు చొప్పదండిలో పర్యటించారు. ఈ సందర్భంగా అర్చకసంఘం నాయకులు అర్చకుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమాతోపాటు అర్చక వేల్ఫేర్ బోర్డు నుండి అర్చకులకు రుణాలు అందించేందుకు కృషి చేయలన్నారు. యాబై ఏళ్లు నిండిన అర్చకులకు ప్రత్యేకంగా ఆసరా ఫించన్లు అందించాలని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాల్లో అర్చకులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జూలై నెలలో మంజూరైన డిడిఎన్ అర్చకుల వేతనాలు ఇంకా రాలేదని మంత్రి దృష్టికి తేగా అధికారులతో మాట్లాడి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ జిల్లా ఉపాధ్యాక్షులు హరిదాసు హరికృష్ణ, జిల్లా ముఖ్యసలహాదారు మానవాళ చక్రపాణి, జనాగామసత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ.. మనందరి బాధ్యత.. తహసిల్దార్ విజయ్‌కుమార్

**- జాతీయ బాలల పరిరక్షణ దినోత్సవం**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టికి మూలం ఆది.. పునాది అమ్మ.. అమ్మ ఎవరికైన అమ్మే.. నేటి ఆధునిక సమాజంలో బాలల హక్కుల పరిరక్షణను మనందరి బాధ్యతగా స్వీకరించి, బాధ్యతగా వ్యవహరించవల్సిన అవసరం ఎంతైన ఉందని హుజురాబాద్ తహసిల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జాతీయ బాలల పరిరక్షణ దినోత్సవం సందర్బంగా హుజురాబాద్‌డివిజన్ పరిధిలోని పలు మండాలలో పరిరక్షణ దినోత్సవాలు నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ది విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హజరైన తహసిల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు అత్యంత అవసరమన్నారు. బాలికల చట్టాల గురించి, బాలకార్మిక, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేదింపులు, బ్రూణ హత్యల నిర్మూలన, విద్య హక్కు చట్టాలపై పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని తహసిల్దార్ విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. ఆడపిల్లలు చిన్ననాటి నుండి ఆత్మ విశ్వాసంతో ధైర్యంగా ఉండాలని, ఈ లక్షణాలు పుట్టుకతో రావని, వారి పెంపకంలో అలవాటు చేయాలని ఎమ్మార్వో విజ్ఞప్తి చేసారు. బాలికల చట్టాల హక్కుల పరిరక్షణ కోసం, అందరు సహకరించాలని, 18సంవత్సరాల పిల్లలకు సంబంధించి ఎదైన సమస్య దృష్టికి వస్తే, బాలల పరిరక్షణ కమిటీ దృష్టికిగానీ, పోలీసుల దృష్టికి గానీ, చైల్డ్ హెల్ప్‌లైన్ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజంలో బాలికలపై నిత్యం ఎన్నో ఆగాయిత్యాలు జరుగుతున్నాయని, వాటిని ఎక్కడిక్కడ అరికట్టడానికి ప్రతివ్యక్తి తన సమాజిక బాధ్యతగా గుర్తించి, చట్టం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మార్వో విజయ్‌కుమార్ యువతకు విజ్ఞప్తిచేసారు. న్యాయ విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ మోడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ సివిల్ జడ్జి పి ఆలేఖ్య ముఖ్య అతిథిగా హజరై బాలల పరిరక్షణను ఉద్దేశించి, వారి హక్కుల గురించి చట్టాలపై అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యతిపతి అరుణ్‌కుమార్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అయిలయ్య, న్యాయవాది మాదవి, రాజ్‌కుమార్ పాల్గొనగా, ఎంపిడివో జయశ్రీ, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఎస్సై సాంబయ్య, ఎంపివో సురేందర్, ఎంఈవో నర్సింహరెడ్డి, ఆర్ఐ రంజీత్, మెడికల్ ఆఫీసర్, తిరుపతమ్మ, రమేష్, కుమారస్వామిలతో పాటు ఆంగన్వాడీ టీచర్లు, బాలికలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జెన్‌కో సిఅండ్‌ఎండిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**- 800 మెగవాట్ల విద్యుత్ యూనిట్‌ను నిర్మించాలని విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించారని తెలిపిన ఎమ్మెల్యే**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** టిఎస్ జెన్‌కో పవర్ హౌస్ విస్తరణ పనులపై టిఎస్ జెన్‌కో చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వీని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగాపూలబొకే అందజేశారు. మళ్లీ రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటి మయంగా మారకుండా ఉండాలంటే ప్రస్తుతం పాత బడ్డ 62.5 మెగవాట్లతో ఉన్న టిఎస్‌జెన్‌కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగవాట్లతో విస్తరణ ప్రారంభ పనులు మొదలు పెట్టాలని ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రాన్ని అందజేసి కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు గాంచిన రామగుండం నియోజక వర్గంలో నూతనంగా నిర్మించే 800 మెగవాట్ల విద్యుత్ కేంద్రంతో నియోజక వర్గంలోని ఎంతో మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రామగుండం నియోజక వర్గంలో పాత 62.5 మెగవాట్లతో ఉన్న టిఎస్ జెన్‌కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగవాట్లతో విస్తరణ చేయడానికి రామగుండంలో సహజ వనరులన్ని ఉన్నాయని, బొగ్గు, నీరు, భూమి లాంటి సౌకర్యాలు స్థానికంగానే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో విద్యుత్ కేంద్రం విస్తరణ పనులు చేపట్టినట్లయితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసాగా ఉంటుందని అన్నారు. అలాగే నియోజక వర్గంలోని ఎంతో మంది నిరుద్యోగ యువతకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విస్తరణ పనులకు కావాల్సిన అనుమతులు, అలాగే అన్ని రకాల సహాయ, సహకారాలు గానీ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యుత్ కేంద్రాన్ని విస్తరణ చేయడం వల్ల నియోజక వర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీంతో రామగుండం వెలుగుల కేంద్రంగా విరజిల్లుతుందని అన్నారు.

## వార్త కథనానికి స్పందన

# డుమ్మా కార్యదర్శుల పై చర్యలు

**- కార్యదర్శులకు మెమోలు**

**- 24 గంటల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు**

**- ఎంపీవో రాజు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధులకు డుమ్మా కొడుతున్న వారి పై చర్యలకు అధికారులు పూనుకున్నారు. బుధవారం 'విధులు వద్దు..జీతాలు ముద్దు' అనే కథనం వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన ఎంపీవో రాజు కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరావుపేట తండా, భూక్యరెడ్డి తండా, జై సేవలాల్ తండా,కమ్మరిపేట తండా, జై సేవాలాల్ ఊరు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయడంతో పాటు స్థానికంగా ఉండకుండా పట్టణాలు నుంచి రావడంతో పాటు గ్రామ పంచాయతీలకు తాళాలు వేసిన సంఘటన పై 24 గంటల్లో వివరణ ఇవ్వాలనీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. లేని పక్షంలో కార్యదర్శుల పై శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని ఎంపీవో రాజు పేర్కొన్నారు.



# ఎంతో ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం

**- ధర్మపురి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తాం**

**- మంత్రులు కొండా సురేఖ, దుద్దిల్ల శ్రీధర్‌బాబు**





**ధర్మపురి, ప్రభాతవార్త:** ఎంతో ఆధ్యాత్మిక క్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయమని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబులు అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హైదరాబాద్‌కు చెందిన ప్రేమిక వరద వేద పరిపాలన సభ ఆధ్వర్యంలో వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వేద పారాయణ, వేద హవన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మహా పూర్ణాహుతి నిర్వహించగా, ఈ పూజల్లో మంత్రులతో పాటూ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేదా పారాయణ కార్యక్రమం నిర్వహించడం, అందులో తాము భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. ధర్మపురి క్షేత్రానికి సంబంధించిన పలు సమస్యలతో పాటూ చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమెల్యే లక్ష్మణ్‌కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని, త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. అనంతరం ఎమెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దేవాలయంలో వేద పారాయణ కార్యక్రమం నిర్వహించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ధర్మపురి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లకు

# విప్ జారీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీకి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ విప్‌గా నియమించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌లు. ఈ మేరకు జమ్మికుంటలోని 30మంది మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విప్ జారీ చేసారు. వాటికి సంబంధించిన విప్ కాపీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అందజేసారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున పార్టీ గుర్తుపై జమ్మికుంట మున్సిపాలిటీలో గెలుపొందిన కౌన్సిలర్లు పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లయితే వారి కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేస్తామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 26 రోజుల క్రితం మున్సిపాలిటీలో ఒక వర్గం కౌన్సిలర్లు ఆవిశ్వాసానికి జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేయడం విధితమే. 25వ తేది గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో ఆవిశ్వాసంపై జిల్లా ఉన్నతాధికారులు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ మేరకు ఆవిశ్వాస తీర్మాణం నెగ్గుతుందో.. నెగ్గదో.. అన్న అంశంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొని ఉంది.



# జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు

- ఇకపై మన ఇసుక వాహనం మొబైల్ ద్వారా మాత్రమే అనుమతులు
- మన ఇసుక వాహనం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త :** జిల్లాలోఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి డీఎల్ఎస్సీ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాల్లో ఎక్కడ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరపడం, రవాణా వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు నిర్మాణాలన్నింటికి మన ఇసుక వాహనం ద్వారా మాత్రమే అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటీపీ ఆధారంగా ఇసుకను తవ్వడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి నిర్ధేశించిన క్వారీల ద్వారా మాత్రమే ఇసుకను తీసుకోవాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కృత్రిమ కొరత లేకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులందరూ అక్రమ రవాణాపై తనిఖీలను ముమ్మరం చేసి అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై గతంలో కన్నా మరింత కఠినంగా వ్యవహరించి పెనాల్టీలను విధించాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక జిల్లాలో ఎక్కడ ఇసుక కృత్రిక కొరకు లేకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులందరూ అక్రమ రవాణాపై తనిఖీలను మరమ్మం చేసి అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై గతంలో కన్న మరింత కఠినంగా వ్యహరించి పెనాల్టీలను విధించాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం గురించి జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆ దిశగా మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అనుమతులను ఏ విధంగా పొందాలని అని తెలియజేసే పోస్టర్లు, పాంప్లెట్లను కార్యాలయాల నోటీసు బోర్డులలో ఉంచాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను తరలించడానికి 2030 వాహనాలు నమోదు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో అక్రమ రవాణా జరిపే వాహనాలకు ఆన్‌లైన్ ద్వారా చలాన్‌లను జనరేట్ చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో అన్యాక్రాంతం అయిన భూములలో జరిపిన భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కూడా తగిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే.మహేశ్వర్, ఎస్.రాజు, గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు ఎన్.రామాచారి, జడ్పీసీఈవో పవన్‌కుమార్, ఏసీపీలు ఏ.లక్ష్మీనారాయణ, కాశీనాథ్, తహసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త :** 1 నుండి 19 సంవత్సరాల పిల్లలో నులి పురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూల దినోత్సవాన్ని పురస్కరించుని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి వంటి వాటితో బాధపడతారని, అందువల్ల వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను ఈ సంవత్సరం ఫిబ్రవరి 12న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల 3,47,523 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందజేయుటకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 924, ప్రైవేటు జూనియర్ కళాశాలలో 64, అంగన్‌వాడీ కేంద్రాలు 777 మొత్తం 1765 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని గురించి పిల్లలకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని, అదే విధంగా ముందుగానే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల వివరాలను సేకరించి వాటి ప్రకారం ముందుగానే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల వివరాలను సేకరించి వాటి ప్రకారం ప్రతి విద్యార్థికి మాత్రలను అందేలా చూడాలని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థుల ముఖం, కాళ్ళు, చేతులపై తెల్లని మచ్చలు ఏర్పడినట్లయితే వెంటనే డాక్టర్‌ల ద్వారా ప్రత్యేక క్యాంపులను నిర్వహించాల్సిందిగా సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో చేతులు, కాళ్ళు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారాన్ని సేకరించడం వంటి నిబందనలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డీఆర్డీవో శ్రీలత, డీడబ్ల్యూవో సరస్వతి, డిపి మెప్మా రవీందర్, జడ్పీసీఈవో పవన్‌కుమార్, జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, యూనిసెఫ్ అధికారి అతుల్ నిగమే, డాక్టర్ సుజాత, డాక్టర్ జవేరియా, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ నేతినియల్, డీపీఆర్‌వో కలీం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు సామాజిక మాధ్యమాలకు బానిస కావద్దు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**కరీంనగర్, ప్రభాతవార్త :** ఆడపిల్లలు సామాజిక మాధ్యమాలకు బానిస కావొద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ పమేతా సత్పతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రస్తుతం బాలికలకు విద్యారంగంలో సమాన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఒక అమ్మాయిని చదివిస్తే ఆ కుటుంబం మాత్రమే కాకుండా ఆ ఊరే బాగుంటుందని అన్నారు. కుటుంబం బాధ్యతను మహిళలే ఎక్కువ చూస్తారని, కుటుంబంలో తండ్రికి ఇచ్చే సమాన విలువను తల్లికి కూడా ఇవ్వాలని అన్నారు. తల్లి ఉపదేశం అమూల్యమైనదని ,పిల్లలు వాటిని పాటించాలని తెలిపారు. ప్రతి మహిళా బాలికా మరో మహిళా బాలికకు సహకరించాలని, చదువులో, నైపుణ్యంలో పోటీ పడాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ప్రభావానికి గురి కావద్దని తెలిపారు. నేరం జరిగినట్లు ఆడపిల్ల దృష్టికి వస్తే నిర్భయంగా రిపోర్టు చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ .. రక్షణ, విద్యా, వైద్య, క్రీడా రంగాలలో ఆడపిల్లలు ముందుంజలో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా ఆడపిల్లల నైపుణ్య అభివృద్ధి సంరక్షణ గురించి ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ .. ఆడపిల్లలకు ప్రస్తుతం ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలనాన్నరు. ఒక లక్ష్యం నిర్దేశించుకుని నెరవేర్చుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీఈవో జనార్ధన్, డీసీడీవో కృపారాణి, సీడీపీవోలు, సబితా, కస్తూరి, డీసీపీవో శాంత, సఖీ కేంద్రం నిర్వహకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

# కరీంనగర్ పట్టణ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్ష నిర్వహించిన పోలీస్ కమీషనర్




**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని టౌన్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, టౌన్ ఏసీపీ కార్యాలయ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ.. టౌన్ సబ్ డివిజర్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్‌లకు గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓలు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలని సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, అక్రమంగా భూ ఆక్రమణ, రౌడీషీటర్స్ పై నిఘా, పెండింగ్ వారెంట్‌ల అమలు, మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నరేందర్(టౌన్ డివిజన్), విజయ్‌కుమార్(సీసీఆర్బి), ఇన్‌స్పెక్టర్లు సరిలాల్(వన్ టౌన్), వెంకటేష్(టూ టౌన్), శ్రీనివాస్(త్రీ టౌన్), శ్రీలత(మహిళ పోలీస్ స్టేషన్) ఇతర సబ్ ఇన్‌స్పెక్టర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దత్తత చట్టభద్ధంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బుధవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో శిశు గృహాలో ఉన్న నాలుగు నెలల బాబును మహిళా శిశు సంక్షేమ ద్వారా దత్తత పొందిన తల్లిదండ్రులకు బాబును సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దత్తత చట్ట ప్రకారం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అనానరు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, సీడీపీఓ కస్తూరి, శిశు గృహ మేనేజర్ తేజశ్విని, రాజేష్, రమేషన, క్లిష్టఫర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ శిబిరంలో నాయకత్వ లక్షణాలు, సేవా భావం పెంపొందుతాయి.. కళాశాల డైరెక్టర్




**జమ్మికుంట, ప్రభాత వార్త:** విద్యార్థులలో నాయకత్వపు లక్షణాలు, సేవాభావం పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజేందర్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణానికి చెందిన చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని జమ్మికుంట మండలంలోని మాచినపల్లి, ఎడ్లపల్లి గ్రామాలలో బుధవారం కళాశాల డైరెక్టర్ విజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన, ఎంపిటిసి రాజురావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామీణలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. పల్లె వాసులకు పారిశుద్ధ్యం వల్ల వచ్చే వ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు ఇవ్వాలని, మూఢ నమ్మకాల నిర్మూలనతో పాటు వాళ్ళని పలు అంశాల్లో చైతన్య పరచాలని సూచించారు. విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు, ఇతరులకు సేవ చేసే తత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శ్రమధానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డబ్బెట విజయ రవీందర్, కళాశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, శివ, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయి కృష్ణ, సతీష్, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలి

### సర్పంచ్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మసీదు గడ్డ వద్ద గ్రామ కంట భూమిని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుని భూమిని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్థులు సర్పంచ్ అంకతి సాంబయ్యకు, పాలకవర్గానికి ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మసీదు గడ్డ వద్ద ఉన్నటువంటి గ్రామకంట భూమి గతంతో విశాలంగా ఉండేది. గతంలో అక్కడ హుజురాబాద్ నుండి గ్రామానికి బస్సు వచ్చి నిలిచేదని, అటువంటి స్థలాన్ని అక్కడి నివాసులు ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. కనుక వెంటనే ఆ స్థలంలోని అక్రమ నిర్మాణాలు తొలగించి, స్థలాన్ని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవాలని గ్రామస్థులు తెలుపుతూ గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్యకు, గ్రామ పాలకవర్గానికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన సర్పంచ్ అంకతి సాంబయ్య మాట్లాడుతూ.... గ్రామ కంట భూమిని అక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగిన చర్య తీసుకుంటామని, వారికి గ్రామపంచాయతీ నుంచి నోటీసులు అందజేసి ఆ తదుపరి అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకతి సాంబయ్య, గ్రామస్ధులు తదితరులు పాల్గొన్నారు.



## భేటి బచావో.... భేటి పడావో కేజీబివీ బాలికలకు ఆరోగ్య మేళా



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గూడురు గ్రామ కేజీబీవీ పాఠశాలలో, కమలాపూర్ మెడికల్ ఆఫీసర్ నాగరాజు, కేజీబివి ప్రిన్సిపల్ అర్చన, ఎంజెపి గర్ల్స్ ప్రిన్సిపాల్ ప్రపుల్లా దేవి ఆధ్వర్యంలో భేటి బచావో... భేటి పడావో దినోత్సవం సందర్భంగా కేజీబివి పాఠశాల బాలికలకు ఆరోగ్య మేళా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేజీబివి పాఠశాలలో భేటి బచావో... భేటి పడావో ప్రతిజ్ఞ ఆడపిల్లలు సమాజానికి మణిహారం.... ఆడపిల్లలకు రక్షణ వారి బంగారు భవితకు పునాది స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పిద్దాం. వేద్దాం. పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం ఆడపిల్లను రక్షిద్దాం, చదివిద్దాం.. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం... మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం... అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబివి బాలికలకు, కౌమర బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఎంజెపి గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రపుల్లా దేవి, కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, ఎంపిహెచ్ఓ రవీందర్, సూపర్‌వైజర్ విప్లవ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ బాబు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలతో చూపిస్తే చర్యలు తీసుకుంటా.. ఎమ్మార్వో మాధవి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కొరకు లబ్ధిదారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నా దుష్ప్రచారాన్ని కమలాపూర్ తహశీల్దార్ మాధవి ఖండించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరు కూడా ఇంత వరకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కోసం కార్యాలయ సిబ్బంది డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేయలేదని అన్నారు. ఒకవేళ కార్యాలయ సిబ్బంది డబ్బులు అడిగినట్లు, తీసుకున్నట్లుగా ఆధారాలు చూపించగలిగితే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూల్స్ కి అనుగుణంగా పనిచేస్తున్న మాపై, మా కార్యాలయ సిబ్బందిపై వస్తున్న ఇటువంటి అవినీతి, ఆరోపణలు మండల ప్రజలు నమ్మవద్దని, ఏదైనా అవినీతి జరిగినట్లుగా ఆధారాలు ఉంటే తనకు ఫిర్యాదు చేయాలని, దానిపై తగిన చర్య తప్పకుండా తీసుకుంటామని తెలిపారు.

## ఆడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఆడ్తిదారుల, ఖరీదు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట అడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం జమ్మికుంట అడ్తిదారులు, ఖరీదు వ్యాపారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్తిదారుల సంఘం అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనా అడ్తీదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుని గౌరవ అధ్యక్షుడు పాకాల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుత్తి కుమారస్వామి, కోశాధికారి రావికంటి సత్యనారాయణ, ఇతర పాలకవర్గ సభ్యులను జమ్మికుంట ఆడ్తిదారులు, వ్యాపారులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ..... నాపై నమ్మకంతో నన్ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అడ్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్, ముక్క శివన్న, బచ్చు వీరన్న, ముక్క నారాయణ, నగునూరి రవీందర్, రావికంటి బాబన్న, శ్యామ్, అడ్తిదారులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## 28న పివి హుజురాబాద్ జిల్లా సాధనకు తరలిరండి.. జెఏసి పిలుపు..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఈనెల 28వ తేదిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో జెఏసి ఆధ్వర్యంలో జరపతలపెట్టిన పివి హుజురాబాద్ జిల్లా సాధన సదస్సుకు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సబ్బండ వర్గాల మేదావులు తరలిరావాలని పివిజిల్లా సాధన జెఏసి కన్వీనర్ బిమోజు సదానందం, వేల్పుల రత్నం, గొడిశెట్టి వెంకట్రాజంలు పిలుపునిచ్చారు. హుజురాబాద్ సిటి సెంట్రల్ హాల్‌లో ఉదయం 10గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కొదండరాం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన రథసారథి హాజరవుతారని జెఏసి తన ప్రకటనలో పేర్కొంది. పివి జిల్లా సాధన ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులకు, వ్యాపారులకు, రైతులకు, జిల్లా కేంద్రం ఏర్పాటు ద్వారా అనేక రకాల సేవలు అందుబాటులోకి రావడం కోసం మేదావులు దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, శంకరపట్నం, సైదాపూర్ మండలాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు సామాజిక రాజకీయ వేత్తలు, వ్యాపార వర్గాలు, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జెఏసి నేతలు ప్రభాకర్, రవీందర్, సారయ్య, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, శ్రీనివాస్, నారాయణ, మొగిలి, వీరన్న, మల్లిఖార్జున్‌లు ఒక ప్రకటనలో కోరారు.

## హుజురాబాద్‌లో ఘనంగా డ్రైవర్స్ డే.. కార్మికులను సన్మానించిన అధికారులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా బుధవారం హుజురాబాద్‌లో రవాణాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ఎంవిఐ ఠాకూర్ ఈశ్వర్‌సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఈ సందర్భంగా మోటర్ సైకిల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌సింగ్ గులాబి పువ్వు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నియామవళి గురించి వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డ్రైవర్లందరు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు భద్రతంగా చేర్చేవిధంగా బాధ్యతగా డ్రైవింగ్ చేయాలన్నారు. విధినిర్వాహణలో ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ డ్రైవర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. రోడ్డు భద్రత ఉత్సవాలు మన విధులను, బాధ్యతలను గుర్తుచేస్తాయని, మన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడడంలో జాగృతగా మసులుకుంటామని, ఎంవిఐ ఠాకూర్ ఈశ్వర్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీకాంత్, అధికారులు సర్వర్ పాషా, సమ్మయ్య, జాఫర్‌లతో పాటు పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# చందుర్తిలో బాలికల దినోత్సవ వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాఠశాల ప్రత్యేకాధికారిని కల్పన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఆడ పిల్ల పుట్టగానే తమ ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని పూర్వం భావించే వారని, ఇప్పుడు ఆడ పిల్ల పుడితే భారంగా భావిస్తున్నారని, భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, పుట్టిన నిమిషాల్లోనే ఆడ బిడ్డలను అమ్మేస్నుత్నారని, చెట్ల పొదల్లో, మురికి కాల్వల్లో ఆడ శిశువులు దర్శనమిస్తున్నారని అన్నారు. పుట్టిన క్షణం నుంచే ఆడ పిల్లలకు ఆంక్షలు విధిస్తున్నారని, ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్ పేరుతో గతంలో ఆడ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి 24న భారత జాతీయయ బాలికల దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. ప్రపంచాన్ని జయించాలన్న, విద్య ద్వారానే సాధ్యమవుతుదంని, నేడు బాలికలకు విద్య, వైద్య, పోషకాహారం, న్యాయం, సంరక్షణ వంటి కనీస హక్కులు అందడం లేదని, కనీసం వాటి గురించి అవగాహన ఉండటం లేదని, బాల్య వివాహాల మీద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సమాజంలో మహిళల పట్ల గౌరవం, హోదా పెరిగేలా చర్యలు తీసుకోవాలని, వారి సాధారణ జీవితంలో ఎదుర్కొనే రకరకాలైన వివక్షలను, దోపిడీని తొలగించాలని, శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక, రాజకీయ, క్రీడా రంగాల్లో కీలక పాత్ర పోషించేలా మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని, ఆర్థిక స్వేచ్ఛ, ఉపాధి కల్పన కోసం బాలికల నైపుణ్యాలను మెరుగు పరచాలని, తద్వారా బాలికలకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు మంజూల, సుష్మ, రాజూరి భూజ్యోతి, అనసూర్య, ఆరోగ్య కార్యకర్త రమాదేవి, తదితరులున్నారు.



# నేడు ఓటరు దినోత్సవ ర్యాలీ

**ముత్తారం, ప్రభాతవార్త.**

14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నేడు ముత్తారం హైస్కూల్ నుంచి అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వరకు విద్యార్థినీ, విద్యార్థులతో ఉదయం 10.30గంటలకు ఓటరు దినోత్సవ ర్యాలీ, ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించడం జరుగుతుందని ముత్తారం తహశీల్దార్ బండి రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తహశీల్దార్ కోరారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడ పిల్లలపై ఉండే వివక్షతను, హింసను, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను, బాలికల హక్కులు, బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను, కష్టాలను ధైర్యంగా, ధృఢంగా ఎదుర్కొవడం వంటి అంశాలతోపాటు రేపటి భవిష్యత్‌ను మార్చే దిశగా స్కిట్స్, డాన్స్‌లతోపాటుగా ఉపాధ్యాయినీల స్వ అనుభవాలను జోడించి ఆవశ్యకతను తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిని కమల, ఇన్‌ఛార్జి పి.సునీత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు టి.రాధిక, ఐ.శ్రీలత, ఉపాధ్యాయినీల బృందం పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్

## ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త.**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉదో ్యగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బిసిటిఎ) డైరీని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూలంగా ఉందని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వేసవిలో జరిపే యోచనలో ఉందని, ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉందని అన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యావాలంటీర్లను, అలాగే 15వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను డిఎస్‌సి ద్వారా నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్షిమనారాయణ, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా సంఘ బాధ్యులు తాటికొడ కృష్ణ హరి, ఈగ శ్రీనివాస్, కందుకూరి దేవదాస్, వీరగోని చైతన్య, వనపర్తి మల్లేశం, వంగ పరుశ రాం, లక్ష్మినారాయణ, మండల నోడల్ ఆఫీసర్ లోనికి కిషన్ పాల్గొన్నారు.

# దశల వారీగా అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి, ప్రభాతవార్త:**

దశల వారీగా అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తానని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాత్రి చందుర్తి మండలం మూడపల్లి, గోస్కులపల్లి, ఎన్గల్ గ్రామాల్లో జరిగిన కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. చందుర్తి మండలంలో ముఖ్యంగా పెద్ద పెద్ద సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. రోడ్లు, బ్రిడ్జీల, రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలు ప్రారంభం కావడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆది శ్రీనివాస్‌కు డప్పు చప్పుల్లతో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పొద్దు పొడుపు లింగారెడ్డి, పుల్కాం మోహన్, బాణాల రవీందర్ రెడ్డి, వట్టిమల రవి, ఎనగంటి శంకర్, గసిగంటి ప్రభాకర్, లాండే సత్తయ్య, తిరుపతి, పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పులి సత్యంతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోతారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన తహశీల్దార్



**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని పోతారం ప్రభుత్వ హైస్కూల్‌ను తహశీల్దార్ బండి రాజేశ్వరీ బుధవారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి మంచి జిపిఎతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. తదుపరి హెడ్ మాస్టర్‌తో తహశీల్దార్ చర్చించారు. 10వ తరగతిలో ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని హెడ్ మాస్టర్‌కు తహశీల్దార్ సూచించారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా మోర రాజు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన మోర రాజు నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై డిజిఎంకు వినతి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

ఓసిపి 3 స్టోర్స్‌లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎఐటియుసి ఆధ్వర్యంలో డిజిఎంకు నాయకులు వినతి పత్రాన్ని బుధవారం సమర్పించారు. రక్షిత తాగునీటి సరఫరా లేదని, క్యాంటీన్ సౌకర్యం లేదని, మహిళలకు, పురుషులకు మరుగుదొడ్లు లేవని, అంతర్గత తారు రోడ్ల నిర్మాణం జరగలేదని, షెడ్లలో సరిపడు లైటింగ్ లేదని, ఎక్స్‌జస్ట్ ఫ్యాన్స్, వాటర్ స్ప్రింకలింగ్, స్టోర్స్ నందు, రెస్ట్ హాల్స్, ఆయిల్ షెడ్స్, గ్యాస్ షెడ్స్ వాహనాల రద్దీ వలన విపరీతమైన దుమ్ముతో స్టోర్ గదులు నిండిపోతున్నాయని అన్నారు. వెంటనే సమస్యలపై పరిష్కరించాలని కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, స్టోర్స్ ఇన్‌ఛార్జి అనుమాండ్ల శంకర్, హుస్సేన్, చక్రపాణి, శ్రీకర్, మమత, దీప్తి, సువర్ణ, సుస్మిత తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందున్న సంతపురి బాలుకు ప్రశంస పత్రం

**చందుర్తి, ప్రభాతవార్త:**

2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు మొదటిస్థానంలో నిలువగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేవా రెడ్డి బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో బాలును సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి, ఆన్‌లైన్ నమోదు చేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.



# గురుకుల పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల పక్క భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ఆయన నివాసంలో పేరెంట్స్ కమిటి ఆద్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పక్కా భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గురుకుల కళాశాల 2016లో చొప్పదండి పట్టణంలో ప్రారంభమైందని నేటి వరకు అద్దె భవనంలో అరాకుర వసుతల మధ్య విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కుంటూ విద్యను అభ్యసిస్తున్నారని కమిటి సభ్యులు తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు చొప్పదండి పట్టణ శివారులోని 1111 సర్వేనెంబరులో 7 ఏకరాల భూమిని రెవెన్యూ అధికారులు గురుకుల భవన నిర్మాణానికి స్వాదీనం చేశారని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ప్రజా ప్రతినిదులకు అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ సంవత్స రంలోనే తప్పకుండా నిధులు మంజూరు కు కృషి చేస్తానని తెలుపగా పెరెంట్స్ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును పెరెంట్స్ కమిటిఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురుకుల కళాశాల వైస్‌ప్రిన్సి పాల్ దీప్తి, సిబ్బంది శ్రావణీలు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి సానది వెంకటేష్, కోశాధికారి భూత్కురి శంకర్, సభ్యులు లంక అజయ్‌కుమార్, కొత్తూరు సుధాకర్, అరెల్లి సదానందం, తదితరులు పాల్గోన్నారు.




# పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌ను సన్మానించిన ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:
ఇటీవల తెనాలిలో జరిగిన సౌత్ జోన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలలో కాంస్య పథకం సాధించిన చొప్పదండి మండల పరిదిలోని రాగంపేట గ్రామానికి చెందిన తీగల నవీన్‌గౌడ్‌ను ఆయనకు కోచ్‌గా వ్యవహరించిన ఆర్నకొండ గ్రామానికి చెందిన బీమనాథుని మల్లేశంను స్థానిక ఎంపిటిసి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి శాలువా కప్పి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగంపేట గ్రామాన్ని దక్షిణ భారతదేశ క్రీడ పటంలో నిలిపినందుకు నవీన్ గౌడ్ మల్లేశంలు అభినందనీయులని అన్నారు. ఈనెల 19,20,21 తేదీలలో తెనాలి జేఎంజే కాలేజ్ లో భారత పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆద్వర్యంలో జరిగిన దక్షిణ భారత స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో 120 కిలోల కేటగిరిలో మూడు ఈవెంట్స్ బెంచ్ ప్రెస్, స్క్వాట్ డేడ్ లిఫ్ట్‌లో మొత్తం 710 కిలోల బరువులు ఎత్తి తీగల నవీన్ గౌడ్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా వాఉ మాట్లాడుతూ గత రెండు సంవత్స రాలుగా తెలంగాణలో క్రీడా పోటీలు నిర్వహించలేదని కరీంనగర్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కు కనీస వసతులు లేక క్రీడాకారులు సాధన చేయలేక పోతున్నారని సరైన వ్యాయామశాలతోపాటు పరికరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు. వెయిట్ లిఫ్టింగ్ పరికరాల కోరతతో సాధన చేయలేక మొన్నటి పోటీలలో ముగ్గురు క్రీడాకారులు కొద్ది తేడాలో పథకాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి నరేష్, ఎరుకల తిరుపతి గౌడ్, వెంకటేష్, యంసాని శ్రీనివాస్, సిరవేని రాజేశం, తదితరులు పాల్గోన్నారు.

# అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన 25కెవిఎ డీటీఆర్‌ను బుధవారం నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రారంభించారు. దీంతో లోవోల్టేజీ సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు. వినియోగదారులను మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే సెస్ విద్యుత్ సహకార లక్ష్యమన్నారు. గ్రామాల్లో లోవోల్టేజీ నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, నాయకులు నర్మాల సర్పంచ్ ఎడబోయిన రాజు, నాయకులు బాల్‌రెడ్డి, కమ్మరి రాజరాంలతో పాటు పలువురు పాల్గొన్నారు.


# రాజన్న 7 రోజుల హుండీ ఆదాయం కోటి 46లక్షల 79వేలు



వేములవాడ, ప్రభాతవార్త.
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సావ్మఇ వారి 7 రోజుల హుండీలను బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై లెక్కించారు. కోటి 46లక్షల 79వేల 830 రూపాయల నగదు రాగా, 54.15 మిల్లి గ్రాముల బంగారం, 9 కిలోల 100 గ్రాముల వెండి సమకూరిందని ఆలయయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు, భజన మండలి, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.
జాతీయ బాలికల దినోత్స వాన్ని పురస్కరించుకొని మండలంలోని నామాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది భూలక్ష్మి, లలిత, హన్మంత రెడ్డి, కానిస్టేబుల్ మంజూల, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# గంగాధర ప్రభుత్వామోధిత పాఠశాలల సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి రాజశేఖర్



గంగాధర,ప్రభాతవార్త:
గంగాధర మండలం ప్రవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులుగా గర్శకుర్తి సరస్వతి విద్యాలయం పాఠశాలకు చెందిన మిట్టపల్లి రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి తెలిపారు. గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై ఎన్నికలు నిర్వహించారు. సభ్యులు అందరు కలిసి అధ్యక్షపదవిని ఏకగ్రీవంగా చేయగా ప్రధానకార్యదర్శిగా సాయి విన్నర్ఎడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ టి.మల్లయ్యను, ఎన్నుకోగా కోశాధికారిగా గట్టుభూత్కూర్ శ్రీసాయి విద్యానికేతన్ చెందిన జి.నర్స య్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.కాగా గౌరవ అధ్యక్షులుగా పి.లక్ష్మారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.వీరేశం,జి.రాజేశంలు నియామితులయ్యారు. మండల పాఠశాలల సంఘం అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు దన్యవాదాలు తెలిపారు.ఆ సందర్బంగా జిల్లా,రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలల సమస్యలను జిల్లా సంఘం దృష్టికి తీసుకువెళ్ళి పరిస్కరిస్తానని తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ నేత



వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం నర్సి ంగాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిరాజుల కనుకయ్య బుధవారం మృతి చెందగా సమాచారం అందుకున్న నర్సి ంగాపూర్ గ్రామ నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డితో గ్రామస్థులు మృతుని కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన ముద్దం రాజమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను రాకేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సతీష్, విద్యాసాగర్, సమ్మయ్య సార్, మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్ తో రాకేష్ రెడ్డి యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిన దమ్మన్నపేట విద్యార్థిని

గంభీరావుపేట, ప్రభాతవార్త:
ఆన్‌లైన్ మొడ్ ద్వారా నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ( డిఎల్‌బివిపి ) 2023 లో అత్యద్భుత ప్రతిభ చూపిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మర్కంటి రేష్మ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. లైఫ్ స్టయిల్ ఫర్ ఎకో సీస్టం అనే ఉప అంశంలో గైడ్ టీచర్ సంపత్‌కుమార్ మార్గదర్శకంలో విద్యార్థి రూపోందించిన పీరియడ్ మిత్ర రిస్ట్ వాచ్ అనే ఆవిష్కరణను న్యాయ నిర్ణేతలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. మృద్దులు, రోగులు, మానసిక వికలాంగులు వారు ధరించిన డైపర్స్ ను సకాలంలో మార్చుకోమ్మని ఈ పరికరం గుర్తు చేస్తుందని వివరించారు. ఇదివరకు ఇదే పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలలో రాణించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని రేష్మకు మేమొంటో అందచేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, తాడూరి సంపత్‌కుమార్, మారుపపల్లి రాజు, దాసరి శ్రీధర్ పాశం భాస్కర్‌లతో పాటు పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ స్వీకరించాలి

**– మున్నూరు కాపు జాతీయ నాయకులు, జెఎన్‌టియు రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ స్వీకరించాలని మున్నూరు కాపు జాతీయ నాయకులు, జెఎన్‌టియు రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ శత జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓబిసిల సంక్షేమం కోసం నియమించబడ్డ మండల్ కమీషన్ చేసిన 40 సిఫార్సులలో ఒకటైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసిలకు 27శాతం రిజర్వేషన్స్ అప్పటి జనతా దళ్ ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా 1990లో మొదలైన కమండల్ ఉద్యమం తన లక్ష్యం నెరవేర్చుకున్న రెండు రోజులకే, దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వినపడుతున్న ఓబిసి జన గణన, తన రాష్ట్రంలో మొదటిసారిగా మొదటి పెట్టిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, ఆరం విలాస్ పాశ్వాన్‌లకి గురువు అని, భారత దేశంలో తొలి సోషలిస్ట్ ముఖ్యంత్రి, దేశ ప్రజలచే జన నాయక్‌గా పిల్చుకోబడ్డ మహానీయుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్నాగా ప్రకటించి, గౌరవించుకుందని అన్నారు. కర్పూరీ మరణంతో ఓబిసిల రిజర్వేషన్‌తోపాటు సోషలిస్ట్ రాజకీయాల ప్రధాన ఎజెండా వెనుకబడుగు వేసిందని, కర్పూరీ ఠాకూర్ శత జయంతి సందర్భంగా అతని స్ఫూర్తిని, కలని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, కలువల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమర్ నగర్‌లో గల వెల్డింగ్ షాప్‌లో పని చేసే వ్యక్తి గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అమర్ నగర్‌లోఅనుమానాస్పదంగా ఒక వ్యక్తి కనబడగా, అతన్ని తనిఖీ చేయగా, గంజాయి చాక్లెట్లు లభించాయి. అనంతరం అతన్ని విచారించగా, అతని పేరు అర్సలన్ అన్సారీ అని తెలిపాడని, చెడ అలవాట్లకు, గంజాయికి బానిసై గంజాయి చాక్లెట్స్ తాను తినడం కోసం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో ఉత్తర ప్రదేశ్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి చాక్లెట్స్ కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలోని అమాయక స్టూడెంట్స్, యువతకు ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగిందని, నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. నిందితుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని, తదుపరి విచారణ కోసం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు వారి వివరాలు అందజేయడం జరిగిందని తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 డివిజన్ యైటింకక్లయిన్‌కాలనీ సివిక్ బంగ్లాస్ ఏరియా వన్ జోన్లో యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం సెక్షన్ కార్యదర్శి దుర్గం బాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు, హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలనిహైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, కోల్ ఇండియా అగ్రిమెంట్ అయినప్పటికీ 2013 సంవత్సరం నుంచి ఇవ్వాలని చచేసినప్పటికీ కూడా 10 సంవత్సరాలు గడుస్తున్న కార్మికులకు అమలు చేయడం లేదని అన ఆనరు. ప్రభుత్వం అమలు చేసిన 22వ జీవోను గెజిట్ చేసి అమలు చేసి, కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేముల రమేష్, సిహెచ్.దుర్గేష్, దుర్గం శంకరమ్మ, రాజబాబు, రాజయ్య, చింతల లింగయ్య, సుభద్ర తదితరులున్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

**– ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**– జిల్లా సీనియర్ సివిల్ జడ్జి అర్జున్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి అర్జున్ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మైనారిట రెసిడెంట్ జూనియర్ కాలేజీ ఫర్ గర్ల్స్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. సదస్సుకు డాక్టర్ డి.హేమంత్ కుమార్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యఓత వహించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి పెద్దపల్లి ఎం.అరుణ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు నచ్చు శ్రీనివాస్, పంగ శంకర్, సంకీర్తన, సుజాత, మైనారిటీ కాలేజీ ప్రిన్సిపాల్ రజిత, అడ్వకేట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లీగల్ అడ్వైజర్ ఉమాదేవి, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి స్టూడెంట్ కూడా తల్లిదండ్రులను గౌరవించాలని, కాలేజీలో గురువులను, వారు చెప్పింది చక్కగా అవగతం చేసుకోవాలని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.



# మర్రిగడ్డ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త.



జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం షీ టీమ్ సభ్యులు విద్యార్థినులకు బాలికల భద్రత, సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరిచితులతో స్నేహం చేయడం వల్ల కలిగే నష్టాలు, ఆపద సమయంలో పోలీసు, షీ టీం సహాయం ఎలా ఉంటుందని, హెల్ప్ లైన్ నెంబర్‌ను ఎలా ఉపయోగించాలి వంటి పలు అంశాలపై షీ టీం సిబ్బంది బాల బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది రమాదేవి, శంకర్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, ఉపాధ్యాయులు లచ్చి రెడ్డి, గంగ నర్సయ్య, సావిత్రి, వేణుగోపాల్, జ్యోతి రాణి, రవి, మేడికాల అంజయ్య తదితరులున్నారు.

# మానువాద సిద్ధాంతాన్ని కవులు, కళాకారులు, మేధావులు అంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మానువాద సిద్ధాంతాన్ని కవులు, కళాకారులు, మేధావులు అంతం చేయాలని విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. త్యాగాలతో ముందుకు సాగుతున్న విరసం విప్లవ రచయితల సంఘం 29వ మహాసభలు ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగనున్నాయని, విరసం ప్రస్తుతం ఫాసిజం సందర్భంలో రాజ్యాంగ వాదం తెలుగు రచయితలతో ఇతర బాష రచయిలతో చర్చలు, సంస్కృతిక ప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు జరుగుతాయని తెలిపారు. విరసం సభకు ప్రగతి శీల ప్రజా రాశులు కదలి రావాలని పిలుపునిస్తూ బుధవారం పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, నార వినోద్, బండారి రాజలింగయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్యతోపాటు గాండ్ల మల్లేషం, రాజు, మార్వాడి సుదర్శన్, వెల్తురు సదానందం, తిర్రి బాలకృష్ణ, పులిపాక రవీందర్, గాంధారి సమ్మయ్య, పొన్నాల దినేష్, మల్యాల సాయి, గూళ్ల రాజు, బొంకూరి సురేందర్ తదితరులున్నారు.

# కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రికి బస్సు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం నుంచి కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి ఆసుపత్రి ఆర్గనైజర్ శిరారపు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బస్సును ప్రారంభించారు. బుధవారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఆసుపత్రి ఆర్గనైజర్ శిరారపు రాజ్‌కుమార్‌లు గ్రామస్తులతో కలిసి ఈ బస్సు సేవలను ప్రారంభించారు. ముత్తారం మండలానికి ప్రతి బుధవారం ఈ బస్సు వస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూడూరి శ్రీనివాస్, కానగంటి రవి, గడ్డం మారుతి, తొగరి రమేష్, ఉప్పుల సదానందం, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# డిజిఎంకు ఫిట్ కమిటీ, మైన్స్, సేఫ్టీ కమిటీ మెంబర్స్ పరిచయ కార్యక్రమం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లోని ఫిట్ కమిటీ, మైన్స్, సేఫ్టీ కమిటీమెంబర్లను డిజిఎం ఎర్రన్నకు ఎఐటియుసి నాయకులు బుధవారం పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్య క్షులు ఎల్.ప్రకాష , బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఉపాధ్య క్షులు బి.అన్నారావు, సహాయ కార్యదర్శులు బి.శ్యాంసన్, జి.సాంబ శివ రావు, అడ్వయిజర్ అరుణ్ కుమార్, ఫిట్ కార్యదర్శి టి.నారాయణ, సహాయ కార్యదర్శి వి.సంజీవ్, ట్రేడ్స్ మెన్ ఇన్‌ఛార్జి పి.రమేష్, నాయకులు ఇ.మహేం దర్, ఎ.మహేష్, జి.శశాంక్, ఎం.శ్రీనివాస్, ఎన్.అనుదీప్, ప్రేమ లత, నాగరాజు, సత్తి రెడ్డి, దుర్గయ్య, జి.శివ, వి.పోషమల్లు, సిహెచ్. అశోక్ కుమార్, సురేందర్, దీనకరణ్, డివి.సత్యనారాయణ తదితరులున్నారు.



# గాంధీచౌక్‌లో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

**ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారు లేరు**

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గోడకు నిలుపుతున్న వాహనాలు**

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో రద్దీగా ఉండే వ్యాపార ప్రాంతమైన గాంధీచౌక్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గొడకు ఆనుకుని ఇష్టారీతిలో వాహనాలు పార్కింగ్ చేయటంతో ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. ఆటో ట్రాలీ ఆటోలతో పాటు కార్లు ఇతర వాహనాలు ఈ ప్రాంతంలో పార్కింగ్ చేసి వెళ్లిపోవటంతో రద్దీ గా ఉండే ఈ రోడ్డుపై నుండి భారీ వాహనాలు వెళ్లే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నిసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. సాయంత్రం సమయంలో వాహనాలు ఎక్కువగా వెళ్లే సమయంలో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాలీ ఆటోలు ఈ ప్రాంతంలో పార్కింగ్ చేయకుండా చూడాలని ఈ ప్రాంత వాసులు గతంలో పోలీసులను, మున్సిపల్ అధికారులను కోరినను వాహనాలు నిలుపటం మానలేదని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెలే య్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రిగా శ్రీధర్‌బాబు ఉంటుండటంతో భద్రత



విషయంలో కూడ క్యాంపు కార్యాలయం చుట్టు రక్షణ ఉండాల్సి ఉంటుంది. అలాంటి క్యాంపు కార్యాలయం గోడకు ట్రాలీ ఆటోలు ఉండటంతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది.ఇప్పటికైనా పోలీసులు, మున్సిపల్ అధికారులు ఈ విషయంలో దృష్టి సారించి గాంధీచౌక్‌లో ట్రాలీ ఆటోల పార్కింగ్ లేకుండా చూడాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# మేడారం జాతర పేరుతో గుడుంబా తయరీకి బెల్లం దిగుమతులు

**విచ్చలవిడిగా బెల్లం దిగుమతులపైన నియంత్రణ కరువు**

**చూసిచూడనట్లుగా ఉంటున్న ఎక్సైజ్ అధికారులు**

మంథని - ప్రభాతవార్త

మేడారం సమ్మక్క సారలమ్మజాతర పేరుతో గ్రామాల్లో విచ్చలవిడిగా గుడుంబా బెల్లం విక్రయాలు సాగుతున్నాయి. మంథని పట్టణంలో బహిరంగా బెల్లం లారీలతో లోడ్లు వస్తున్నను సంబందిత అధికారులు పట్టించుకోవటం లేదు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు బెల్లం(బంగారం) తూకం వేయటం భక్తులకు పరిపాటి కాని భక్తులకు విక్రయించే బెల్లం ముసుగులో గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం లోడ్లను అక్రమదారులు తీసుక వస్తున్నారు. బెల్లం రవాణపైన సంబంధిత అధికారుల నియంత్రణ సక్రమంగా లేకపోవటంతో బెల్లం దిగుమతులు మంథనిలో జరుగుతున్నాయి. మేడారం జాతర సమయంలో మంథని మండలం మీదుగానే ఆదిలాబాద్, ఆసీఫాబాద్, మంచిర్యాల,నిర్మల్, పెద్దపల్లి జిల్లాతో పాటు మహారాష్ట్రలోని పలు ప్రాంతాల భక్తులు మేడారం జాతరకు వెలుతుంటారు. కాగా ఇదే అదనుగా గుడుంబా తయారీ దారులు గుడుంబాను తయారుచేసి మేడారం వెళ్లే భక్తులకు విక్రయించటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గుడుంబా తయారీ దారులకు బెల్లం తప్పనిసరి కావటంతో మేడారం జాతరకు బెల్లం వినియోగం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ముసుగులో గుడుంబాకు అవసరమైయ్యే బెల్లాన్ని విచ్చల విడిగా దిగుమతులు చేసుకుంటున్నారు. కొంత మంది వ్యాపారులు మంథనిలో స్టాక్ పాయింట్ పెట్టి లారీల కొద్ది బెల్లాన్ని నిల్వ పెట్టుకున్నారు. గుడుంబా బెల్లాన్ని నియంత్రించాల్సిన అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవటంతో నేరుగా బెల్లం వ్యాపారులు బెల్లాన్ని అధిక మొత్తంలో



దిగుమతి చేసుకున్నారు. మేడారం జాతర సమయంలో గుడుంబాను నియంత్రించే బదులు గుడుంబాకు ఉపయోగించే బెల్లాన్ని నియంత్రిస్తే సరిపోతుందని ప్రజలు భావిస్తున్నారు. దీనిపైన సంబంధిత అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

**బెల్లం విక్రయాలపైన నిఘా ఉంటుంది**

– ఎక్సైజ్ సిఐ గురువయ్య

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పేరుతో దిగుమతులు చేసుకున్న బెల్లం విక్రయాలు సాగించే వారిపైన తమ శాఖ నిఘాపెట్టిందని జాతర పేరుతో తీసుకవచ్చిన బెల్లంను గుడుంబా విక్రయాలు చేసేవారికి విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. జాతర సమయంలో గుడుంబా తయారీ చేసినను విక్రయించినను చర్యలు తీసుకుంటామని సమ్మక్క జాతరకు బెల్లం కొనుగోలు చేసేవారి పేరు ఆధార్‌కార్డు నంబర్‌ను విక్రయదారలు తప ్పనిసరిగా రిజిస్ట ర్‌లో రాయాలని ఆయన సూచించారు. మంథని ప్రాంతంలో బెల్లం విక్రయాలపైన తమ సిబ్బంది ఎప్పటికప్పుడు నిఘాను పెంచామన్నారు. గుడుంబాకు బెల్లం విక్రయించే వారి వివరాలు ఉంటే తమకార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు

# మంత్రి ఆదేశాలతో కాకర్లపల్లి గ్రామంలో వైద్య శిభిరం ప్రారంభం

**- శిభిరాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుండి గ్రామస్థులు ఆనారోగ్యంతో భాధపడుతు అనేక ఇబ్బందులు పడుతున్నారని రా ష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి మండ కాంగ్రెస్ అద్యక్షుడు ఐలి ప్రసాద్ తీసుకరాగా వెంటనే వైధ్యాధికారులతో మాట్లాడిన మంత్రి బుదవారం కాకర్లపల్లి గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిలి ప్రసాద్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలోని ప్రజలు విషజ్వరాలతో పాటు వివిధ రకాల ఆనారోగ్య సమస్యలతో భాదపడుతుండటంతో గ్రామస్థుల సమాచారంతో తాము మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారనాన్రు. నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యం విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు ఏలాంటి నిర్లక్ష్యం చేయరని ప్రజల ఆరోగ్యం కోసం తపన పడే వ్యక్తి ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే కావటం అదృష్టమన్నారు. అదేవిధంగా



మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు యువనాయకుడు శ్రీనుబాబు సైతం కాకర్లపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యం విషయంలో స్పందించి గ్రామస్థులతో మాట్లాడారని ఆయన అన్నారు. ఈ సందర ్భంగా గ్రామస్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్, సోసల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, వైద్యులు, ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై వినతిపత్రం

మంథని - ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తి సహాయకుడు ఆకుల చంద్రశేఖర్‌కు కార్మికులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అదేవిధంగా కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ రాజయ య్, చిప్పకురి ్త చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మంథని వార్త

# ఒలంపియాడ్ పరీక్షల్లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఆసియాలోనే అతిపెద్ద ఒలంపియాడ్ సంస్థ ఓఎస్‌ఎఫ్ వారు నిర్వహించిన నేషనల్ సైన్సు ఒలంపియాడ్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఐఎంఓ లెవల్ 1లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనభర్చారు. లెవల్ 1లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనభర్చి ఎన్‌ఎస్‌ఓలో 37మంది, ఐఎంఓ 79మంది విద్యార్థులు లెవల్ 2కి అర్హత సాధించారు. అదేవిధంగా లెవల్ 1 ఐఎంఓలో 28మంది మెడల్ ఆఫ్ డిస్టెంక్షన్‌లు సాధించగా 41మంది గోల్డ్‌మెడల్ ఆఫ్ ఎక్సలెంట్ ఎస్‌ఎస్‌ఓలో 63మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్ ఆఫ్ ఎక్సలెన్సు అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావని తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ల సేవలు అభినందనీయం

**- పెద్దపల్లి ఎంవిఐ శ్రీనివాస్‌రావు**

మంథని - ప్రభాతవార్త



ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ల సేవలు అభినందనీయమని పెద్దపల్లి ఎంవిఐ శ్రీనివాస్‌రావు అన్నారు. డ్రైవర్స్ డే ను పురస్కరించుకుని బుధవారం మంథని బస్టాండ్‌లో డిఎం రాజశేఖరంతో కలసి ఆర్టీసీ డ్రైవర్లను, ఆటో డ్రైవర్లలను వారు పువ్వులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంవిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయటం డ్రైవర్లకు చాలా కష్టంగా మారిందని ఇలాంటి పరిస్థితుల్లో డ్రైవర్లు ఎంతో జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షింతంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. డ్రైవర్లు మూలమలుపుల వద్ద జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని అదేవిధంగా ఓవర్‌టేక్ చేసే సమయంలో ముందు వాహనాన్ని గమనించాలన్నారు. అతివేగం కాకుండా వేగని యంత్రణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని డిపో ఎంఎఫ్ రామస్వామి, ఆర్‌హెచ్‌సి వెంకటేశ్వర్లు,ఎన్‌డిఐ గోపాల్, బస్టాండ్ కంట్రోలర్ కెకె రెడ్డితో పాటు డ్రైవర్లు పాల్గొన్నారు



# కరెంట్ షాక్‌తో చిన్న పిల్లల తల్లి మృతి చెందడం బాధాకరం

**- ప్రభుత్వం, సెస్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**

**- మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో గత 15 రోజుల క్రితం పొలంలో నాటు వేస్తూ కరెంట్ షాక్‌తో మృతి చెందిన మధుప్రియ కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించి, సాయం అందించారు. ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ నాటు వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మధుప్రియ చనిపోవడం బాధాకరమని, ఆమె మృతి పిల్లలకు తీరని లోటు అని అన్నారు. అధైర్య పడవద్దని, పిల్లల భవిష్యత్‌ను చూడాలని ఆమె భర్త రాకేష్‌కు తెలియజేశారు. ప్రభుత్వం, సెస్ తరుపున సాయం అందేలా చొరవ తీసుకుంటామని బాధిత కుటుంబానికి ఆయన తెలిపారు. ఇక్కడ సర్పంచ్ సరిత, నవీన్ రావు,



ఎంపిటిసి దుర్గ ప్రసాద్, రాజేశ్వర రావు, బొజ్జ దేవరాజు, గోగు నర్సయ్య, గంగాధర్లు ఉన్నారు.

# మాతాశిశు వైద్యుడు మత్తు డాక్టర్‌పై విచారణ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మాతా శిశు ఆసుపత్రికి సర్జరీల కోసం వచ్చే గర్భిణీల వద్ద మత్తు డాక్టర్ మోహన్‌రావు డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదుపై డిసిహెచ్‌వో ఆదేశాల మేరకు బుధవారం ఆసుపత్రి కార్యాలయంలో విచారణ జరిపారు. విచారణ అధికారులుగా వచ్చిన డాక్టర్ శౌర్య, డాక్టర్ రామూర్తి మొదటగా మత్తు డాక్టర్ మోహన్‌రావును విచారించగా తరువాత బాధితుడు బండారి సమ్మయ్యను విచారించారు. అనంతరం భాధితుని వద్ద నుండి విచారణ అధికారులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు స్వీకరించారు. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ డిసిహెచ్‌వో ఆదేశాల మేరకు తాము విచారణ చేశామని విచారణ నివేదికను డిసిహెచ్‌వోకు అందిస్తామన్నారు.

# ఇద్దరు దొంగల అరెస్ట్ ,మూడు తులాల బంగారం స్వాధీనం

**- వివరాలను వెల్లడించిన గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ఇద్దరు దొంగలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావులు అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గోదావరిఖని కాకతీయ నగర్‌కు చెందిన ఐత వెంకటేష్, ఐత రవళి అనే ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు, వీరి వద్ద నుంచి 3 తులాల ముద్ద బంగారం, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్థానిక లక్ష్మినగర్‌లో స్కూటీపైన అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను వన్‌టౌన్ పోలీసులు పట్టుకొని, వారిని తనిఖీ చేయగా, వారి వద్ద మూడు తులాల ముద్ద బంగారం లభ్యమైందని, బంగారం, వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, పోలీస్ స్టేషన్‌కు తరలించి, విచారించామని తెలిపారు. ఈజీ మనీ కోసం దొంగతనాలు చేస్తామని, ఇవి కూడా దొంగతనం చేసిన





సొమ్మేనని తెలిపారని చెప్పారు. అనంతరం వారిని రిమాండ్ చేసి, జైలుకు పంపించడం జరిగిందని చెప్పారు. చాకచక్యంగా దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సమ్మయ్య, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ గోపతి వెంకటేష్, తీగ్ల శ్రీనివాస్‌లను సిఐలు అభినందించారు.

# గిరిజన గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థినీలకు రక్త పరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గిరిజన బాలికల కళాశాలలో అనీమియా ముక్తి తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కళాశాల విద్యార్థినీలకు వైద్యసిబ్బంది రక్తపరీక్షలు నిర్వహించారు. 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఏడుగురు విద్యార్థినిలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారికి డాక్టర్, ప్రిన్స్‌పాల్ ఉపాధ్యాయుల సమక్షంలో హెల్త్ అవేర్నెస్ నిర్వహించారు. రక్తం పెంపొందించుకోవటానికి మెడిసిన్‌తో పాటు వారికి ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమార్,ప్రిన్స్‌పాల్ కవిత,రఘునాయక్, ఫార్మసిస్ట్, ఎఎన్ఎం సరోజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# సింగరేణి రిటైర్డు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి రిటైర్డు కార్మికులు సర్వీస్ గ్రాట్యూటీ చెల్లింపు కోసం నెలలు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని, క్వార్టర్ అప్పగింత సమయంలో అందులో షెడ్లు కట్టుకున్నారని, ఇంకా ఏవేవో కొర్రీలు పెడుతూ వెకేషన్ సర్టిఫికేట్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఆరోపించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి త్వరిత గతిన ఇలాంటి కేసులను సెటిల్‌మెంట్ చేయాలని గుర్తింపు సంఘం డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. రిటైర్డు కార్మికులను మనోవేదనకు గురి చేయకూడదని వారు యాజమాన్యంకు సూచించారు. అదేవిధంగా సింగరేణిలో ప్రస్తుతం 400 మంది దాదాపు వారసులు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని, తక్షణమే వారిని విటిసి ట్రైనింగ్‌కు పంపి అనంతరం వెంటనే పోస్టింగ్ ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు తప్పవని వారు యాజమాన్యాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గండి ప్రసాద్, ఎం.ఎ.గౌస్, తాళ్లపల్లి మల్లయ్య, విక్రం, చెప్యాల రామారావు, ఎర్రల రాజయ్య, గంగారపు చంద్రయ్య, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందున్న

చందుర్తి, ప్రభాతవార్త.





2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతపూరి బాలు మొదటిస్థానంలో నిలువగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేనా రెడ్డి బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో బాలును సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి, ఆన్‌లైన్ నమోదు చేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

# కార్పొరేటర్‌కు అప్రిషియేట్ సర్టిఫికేట్ ప్రదానం


గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ అప్రిషియేట్ సర్టిఫికేట్ అందుకున్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పని చేసి డోర్ టూ డోర్ ప్రచారంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఆమెకు ఈ సర్టిఫికేట్‌ను ఏఐసిసి జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప్ దాస్ మునిసి ప్రదానం చేసి, అభినందించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కష్ట పడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యరెహమాన్, రమేష్ బాబులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని 8 గ్రామాల లబ్దిదారులకు 10కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపిపి పడగల మానస, జడ్పిటిసి పుర్మాని మంజుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఆర్ఐ మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసపల్లి సరస్వతి, ఎనిమిది గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తా

**- ఐటిశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు**

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని రాష్ట్ర ఐటిశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. ఈ మేరకు దర్మపురి పర్యటనకు వెళ్తున్న ఆయన పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు పలికిన స్వాగతాన్ని ఆయన స్వీకరించి ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థి నాయకులు మేడిపల్లి సత్యంను బారీ మెజార్టీతో గెలిపించిన చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన నెల రోజుల్లోనే జనరంజక పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ప్రతిపక్ష భారాస పార్టి అధికారంలో ఉన్న 10 సంవత్సరాల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై నెల రోజులకే విమర్శలు చేయడం వారి రాక్షస ఆనందానికి నిదర్శనమని అన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని భవిష్యత్తులో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెదేలా నేను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇంతటి ఘన స్వాగతం పలికిన చొప్పదండి నియోజక వర్గ ప్రజలకు, శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, వైస్ ఎంపిపి మునిగాల



విజయలక్ష్మి చందు, సర్పంచ్ చిలుక లింగయ్య, ఎంపిటిసలు కుకట్ల తిరుపతి, కట్టెకోల తార లక్ష్మణ్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, గుంటి మల్లయ్య, కడారి శంకర్,గుర్రం రమేష్‌గౌడ్, గుంటి మల్లయ్య, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరు మహేష్, నిజానపురం చందు, దూస అనసూయ, పెరుమాండ్ల రవీందర్, పెద్ది రాజేందర్, సంబోజి సునిల్, చిలుక సంజీవ్, గోల్లె సంపత్, చుప్ప శ్రీనివాస్, కట్టెకొల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, పెరుక శ్రీనివాస్, కట్టెకొల నవీన్, ఈర్ల స్వామి, అదిరెడ్డి, జక్కుల అనిల్, జాడి రాజు, కోలపురి శ్రీకాంత్, బూస బీమయ్య, నల్లాల అఖిల్, బండారి వినోద్‌కుమార్, తాండ్ర వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే నా లక్ష్యం

**- ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలి**

**- 25 కోట్ల రూపాయలు కేటాయించాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డిని కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గం అభివృద్ధే నా లక్ష్యమని, నా మీద నమ్మకంతో గెలిపించిన ప్రజలకు నియోజక వర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అంకిత భావంతో ఉన్నానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డికి బుధవారం కలిసి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ ఎల్కలపల్లి నుంచి కనా ్నల, కుక్కలగుడూర్ నుంచి తక్కళపల్లి, రామగుండం నుంచి రైల్వే స్టేషన్, పొట్యాల నుంచి మర్రిపల్లి, కుక్కలగుడూర్ నుంచి ఈసంపేట, ఎంపిడిఓ కార్యాలయం నుంచి రామగుండం, పెద్దంపేట వరకు సుమారు 25 కోట్ల రూపాయలతో అంతర్గాం, పాలకుర్తి, రామగుండంకు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్లను నిర్మించాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డిని కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రామగుండం నియోజక వర్గంలో ఆర్‌అండ్‌బి రోడ్లను పూర్తి స్థాయిలో చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఎలా అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారో... అలాగే రామగుండం నియోజక వర్గంలో కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజక వర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే రామగుండం కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరడం జరిగిందని అన్నారు. పూర్తి స్థాయిలో రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు. రామగుండం నియోజక వర్గంల ఆర్‌అండ్‌బి రోడ్లతో సుందరీకరణగా మారుతుందని అన్నారు. రానున్న రోజుల్లో నియోజక వర్గానికి ఇతర శాఖలకు సంబంధించిన నిధులు మంజూరు చేయించి, నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్న శిఖరాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుదవారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు, మహిళల అభివృద్ధికి నిధులు, ప్రత్యేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తుందని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాదించాలన్నారు. టీచర్‌లు, శాస్త్రవేత్తలు, ఐఏఎస్, ఐపిఎస్‌లు కావాలని అకాంక్షించారు. విద్యార్థినీలకు టీచర్‌లు, కుటుంబ సభ్యులు అండగా ఉండాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణలతో విద్య, రాజకీయ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఇంటిలో పెద్దలు చెప్పిన సూచనలు పిల్లలు తప్పని సరిగా పాటించాలని పెర్కోన్నారు. మహిళలతో ఇంటికి అందం వస్తుందని వారిని







అందరు గౌరవించాలన్నారు. అనంతరం స్కూల్ ఆవరణలోని విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ విద్యార్థినీలు గొప్ప ఆశయంతో చదవాలని, బాలికలకు హక్కులు, రక్షణలపై టీచర్స్, కుటుంబ సభ్యులు, అధికారులు అవగాహన కల్పించాలన్నారు. విద్యతోనే మార్పు సాద్యమని ఆమె స్పష్టం చేశారు. బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు విద్యార్థినీలు పాటలు పాడారు. కరాటే ప్రదర్శన ఇచ్చారు. ఇటీవల జరిగిన పోటిల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రమేష్, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, ఎంపిపీలు స్వరూపారాణి, పడిగెల మానస, జడ్పీటిసీ పూర్మాణి మంజుల లింగారెడ్డి, వార్డ్ కౌన్సిలర్ ఎల్దండి దేవదాస్, జిసీ డిఓ పద్మజ, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సిరిసిల్ల, వేములవాడ సిడిపిఓలు అలేఖ్య పటేల్, ఎల్లయ్య, సఖి కేంద్రం రోజా, కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, వైద్య శివప్రసాద్, గడ్డం నర్సయ్య, సూర దేవరాజ్ జిల్లా అద్యక్షురాలు కాముని వనిత, పట్టణ అద్యక్షురాలు వెలుముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**అన్నోన్ ప్రాపర్టీ కింద పరిగణించబడిన**

# 81 వాహనాల వేలం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అన్నోన్ ప్రాపర్టీ కింద రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 81 టూ వీలర్స్ వాహనాలపై అన్ని చట్టపరమైన విధానాలను అనుసరించి, కేసులు నమోదు చేసి, పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యాజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకొని, వాహనాలను తీసుకొని వెళ్లాలని తెలపడం జరిగిందని, గత 6 నెలల నుంచి ఎవరూ రానందున అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించి, బెల్లంపల్లి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఉంచడం జరిగిందని, 6 నెలల కాల వ్యవధి గడువు



ముగిసినందున 81 స్క్రాప్ టూ వీలర్స్ వాహనాలను అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించి ఈ నెల 30న ఉదయం 10గంటలకు వేలం వేయనున్నట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొన దలచిన వారు సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రావాలని, తెలిపారు. మరిన్ని వివరాలకు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విష్ణు ప్రసాద్ 8712656616, శ్రీనివాస్ 8712656621లకు సంప్రదించాలని తెలిపారు.

# గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** నిర్దేశిత గడువు ఈ నెల 31వ తేదీలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఆయన తంగళ్ళపల్లి మండలంలోని తంగళ్ళపల్లి, రామన్నపల్లి, బస్వాపూర్‌లోని రైస్ మిల్లులను పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)కి రైస్ మిల్లర్లు సరఫరా చేయాల్సిన బియ్యం ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోజూవారీగా లక్ష్యం నిర్దేశించుకొని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మెనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన తీరుపై విద్యార్థినులకు అవగాహన

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజలకు పరిపాలన ఏ విధంగా అందుతుందో అనే అంశంపై విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకల అనంతరం బాలికలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలను సందర్శించి,



వాటి పని తీరును వివరించారు. జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బ్రిటీష్ ఖాలం నుంచి కలెక్టర్ వ్యవస్థ ఉందని, గతంలో భూ పన్ను వసూలు చేసేందుకు ఈ వ్యవస్థను ఉపయోగించే వారని, మనకు స్వాతంత్రం లభించిన తరువాత దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ సూచనల మేరకు మన దేశంలో ప్రజా అనూల పాలన అందించేందుకు దోహద పడేందుకు కలెక్టర్‌ల వ్యవస్థను కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సుల్తానాబాద్, అంతర్గాం కెజివిబి విద్యార్థులు, సుల్తానాబాద్ సెయింట్ మెరిస్ స్కూల్ విద్యార్థినులు, తదితరులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా మిషన్ భగీరథ పంపు హౌజ్ నుండి నీళ్ళ దందా

**గంటల తరబడి నీటి విడుదలతో కుంటలో నీరు చేరుతున్న వైనం**

**భగీరథ నీటి నిల్వతో కుంట కళ కళ, నిఘా, పర్యవేక్షణ ఏది ?**



చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పనితీరు, నిర్లక్ష్యం రోజు రోజుకు పెరిగిపోతుంది. కోట్లాది రూపాయలతో ప్రజారోగ్య బాగోగు నిమిత్తం ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధ జలాన్ని ఆయా గ్రామాల ప్రజలకు అందించేందుకు అన్ని రకాలైన వాటర్ ట్యాంకులు, పంప్ హౌజ్ నిర్మాణాలు చేపట్టి, అవసరమైన అదనపు సిబ్బందిని సైతం నియమించి పథకాన్ని విజయవంతం చేసే దిశగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే పథకం గొప్పదే అయినప్పటికి సంబంధిత అధికారులు, సిబ్బంది పనితీరు, నిర్లక్ష్యంతో పథకానికి తూట్లు పొడుస్తూ ఉపయోగానికి రాకుండా చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల కింద నిర్మాణమైన మిషన్ భగీరథ పంప్ హౌజ్ నుండి గత కొన్ని నెలలుగా గంటల తరబడి నీటిని వృధాగా బయటకు వదిలి వేస్తున్నారు. అలా నీటిని వదిలి వేయడంతో నిరంతరా బయట చేరి ఒక కుంటలా మారి నిల్వగా మారుతుంది. ఇలా నీటిని వృధాగా వదిలివేస్తున్న దృశ్యాన్ని ప్రభాతవార్త కెమెరాతో బుధవారం రోజున



క్లిక్ అనిపించడం జరిగింది. నీటి వృధాకు గల కారణాలను ప్రభాతవార్త వివరణ కోరగా ఓవర్ ఫ్లో అయి నీరు ఇలా వృధాగా వెళుతుందని, దీనిని కంట్రోల్ చేయడం మా చేతిలో లేదని, ఎల్ఎండీ లేదా హుజురాబాద్‌లో కంట్రోల్ ఉన్నదని సిబ్బంది పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. ఇట్టి విషయంపై సమీప రైతులను వివరణ కోరగా రాత్రి పూట పంప్‌హౌజ్ నిండిన తరువాత అది తెలవార్లు అదే విధంగా నడుస్తుందని, నీరు వృధాగా బయటకు వెళుతుందని, సిబ్బంది గానీ అధికారులు గానీ పంప్ హౌజ్ నిండిన వెంటనే బంద్ చేయకపోవడం వలన నీరు వృధగా పోతుంది అని అంటున్నారు. ఇక ఇదే రోజు ఓ రైతు పొలంలో మిషన్ భగీరథ నీరు వృధాగా ఎగిసి పడిన దృశ్యాలను ప్రభాతవార్త కెమెరాలో బంధించే ప్రయత్నం చేయగా సదరు సిబ్బంది వచ్చి వెంటనే ఆ పొలంలో ఉన్న గేట్‌వాల్‌ను బంద్ చేసి వెళ్ళిపోయాడు. ఇలా నిత్యం మండలంలో ఏదో ఓ చోట మిషన్ భగీరథ లీకేజీలు, నీటి చౌర్యాలు, నిర్లక్ష్య పనులు కనిపిస్తూనే ఉన్నాయి. సదరు అధికారులు స్థానికంగా ఉండకపోవడం, పర్యవేక్షణ, నిఘా లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. కుంట నిండితే మిషన్ భగీరథ అధికారులకు, సిబ్బందికి ఏ విధంగా లాభం జరుగుతుందో అర్థం కావడం లేదు కానీ ఇలా కుంటలో ఖరీదైన మిషన్ భగీరథ నీటిని నింపడం ద్వారా రైతుల వ్యవసాయ బావుల్లో నీటి నిల్వలు పెరుగుతున్నాయని కొంత మంది రైతులు వాపోతున్నారు.

# ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతను కల్పిస్తుంది

కల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



ప్రతి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కొట్టే అజయ్ గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.30వేల పాలసీ తీసుకున్నారు. కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా అజయ్ భార్య నామిని అయినా కొట్టే శిరీషకు రూ.7 లక్షల 36 వేల శ్రీరామ్ చెక్కును ఏటీఎం అట్ల సురేష్ అందజేశారు. నామిని కొట్టే శిరీషకు 12 సంవత్సరాలు ప్రతి నెలకు రూ.3వేల చొప్పున పింఛన్ వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రతలో భాగంగా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు, తనకు ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు గుర్రం శివ, గుండెల్లి అనిల్, పిట్టల శివకుమార్, నూనె ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ వడ్లకొండ వివేక్, కర్రే కుమారస్వామి, గుజ్జు బుచ్చారావు, బాలే శివప్రసాద్, ఓజ్జ శ్రీనివాస్, అమ్ముల రమేష్, దూరం సతీష్, గరిగంటి సుమలత, సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య, జనగామ శ్యామ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సభ్యులందరూ ఎమ్మెల్యే వెంటే ఉన్నారు

**మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు**



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆశీస్సులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి మద్దతుతో ఉన్నామని తద్వారా మున్సిపల్ చైర్మెన్ రాణవేని సుజాత సత్యనారాయణకి కౌన్సిల్ సభ్యులందరూ ఏక పక్షంగా మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ రాణవేనిసుజాతసత్యనారాయణ మాట్లాడుతూ పురపాలక కౌన్సిల్ మాకుమ్మడిగా ఎమ్మెల్యే సంజయ్ వెంట ఉన్నారాని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో గెలిచి ఇప్పుడున్న ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేసుకుంటామని పార్టీపై గెలిచి బయటకు వెళ్ళిన వారు ఎవరు ఏమి చెప్పిన మాట్లాడిన నమ్మవద్దని సూచించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ మేము ఎప్పటికి ఎమ్మెల్యే ఉన్నామని ఆపోహలకు ప్రజలు తావివ్వద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణకు, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావుకు మద్దతుగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు అత్యధిక నిధులు కేటాయించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే

**మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సర్పంచ్‌లకు అత్యధిక నిధులు కేటాయించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో కోరుట్ల నియోజకవర్గ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అత్యధిక నిధులు సర్పంచ్‌లకు కేటాయించబడినట్లు తెలిపారు. కెసిఆర్ పల్లెలపై ప్రత్యేక దృష్టి సారించి గౌరవ వేతనాలతో సహా గౌరవాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్‌లకు గౌరవం ఇచ్చిందని ప్రతి గ్రామ పంచాయితీ అభివృద్ధికినిధులు అత్యధికంగా కేటాయించిందని 60ఏళ్ళ పరిపాలనలో లేని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో జరిగిందని ఇప్పుడు ట్రాక్టర్లు లేని గ్రామ పంచాయితీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

కల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా బుధవారము కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, స్థానిక ఎస్సై శ్రీనివాసులు ఆటో డ్రైవర్స్, ఇతర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు వాహనాలు నడిపేటప్పుడు అన్ని నియమాలు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని అందరి కుటుంబాల్లో సుఖశాంతులు నింపాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయిన డబ్ల్యూఎఎస్ఐ నీలిమ, పిసి ఎస్ లక్ష్మీ రాజం, రజనీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు.

# ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారుడిగా నూతనంగా నియమితులైన షబ్బీర్‌అలీని బుధవారం ఆయన నివాసంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ గాంధీ పాదయాత్ర అడ్డుకోవడం సిగ్గుచేటు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాహుల్‌గాంధీ యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అంది మారుతి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అస్సాంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయయాత్రగుహటిలోకి ప్రవేశించకుండా చేసి పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకోవడం దారణమన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అస్సాం ముఖ్యమంత్రి హేమంతశర్మ ఈ ఘటనకు పాల్పడటం మతతత్వవాదులను, పోలీసులను ఉసిగొల్పొడాని విమర్శించారు. రాహుల్ గాంధీకి భద్రత పెంచాలని, ఘటన జరిపిన ముఖ్యమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోమారు ఇలాంటి సంఘటన పునరావృతం అయితే చూస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు.